The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక


తూప్రుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందారూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, Dn. MONDAY 18-6-1934 103764	ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీ భావనామసం॥ జ్యేష్ఠ శు॥ ౬ సోమవారము ౧౩-౯-౧౩౪౩ఫ. { సంచిక ౧౨





సంస్కృతము; అధ్యయ నావశ్యకత

(వేదతీర్థ, కావ్యతీర్థ, సాహిత్యవిశారద పండిత చిదిరెమఠము వీరభద్రశర్మగారు వ్రాసినది.)

ఇతిహాసశాస్త్రవిశారదులగు ప్రాశ్చాత్య దేశస్థులెల్లరును ప్రపంచమందలి భాషలలో సంస్కృతభాషయే ప్రాచీనమనియును సర్వాంగ సమృద్ధమనియును బాహాటముగా నంగీకరించియున్నారు. ధార్మికులగు భారతీయులిది దేవభాషయనియే పరంపరగ విశ్వసించియున్నారు. "భాషాసుముఖ్యా మధురా దివ్యాగీర్వాణ భారతీ" యనుసంస్కృతోక్తియును "జనని సంస్కృతంబు సకలభాషలకును" అను నాంధ్రవిద్వదుక్తియును చారించుచో సరియనియే తేలుచున్నది. భారతవర్షమునగల సమస్తభాషలయొక్క కావ్య వ్యాకరణ ఛందోగ్రంథముల భాషను, శైలిని, నియమములను, లిపిని, అక్షరసంఖ్యను బట్టిచూచినను, సంస్కృతానువాదముగనే దోచుచుండును. ద్రవిడభాషలు (తెలుగు తమిళ కన్నడ మళయాళములు మున్నగునవి) స్వతంత్రములని కొందఱందురుకాని, సంస్కృతమందువలె ప్రాచీనకాలిక స్వతంత్ర గ్రంథములుకాని లిపిగాని యింతవఱకు లభించనందునను సంస్కృతభాషావలంబనమున నభివృద్ధి యగుటజేతను వాని ప్రత్యేకత నిదమిత్థమని తేలలేదు. ఉత్తరదేశమున ప్రచలితభాషలన్నియు కేవలసంస్కృతభాషాజన్యములే? ఇకఁగొందఱు సంస్కృతభాషకు స్వతంత్రలిపి లేదనియు వేదభాష సంస్కృతము కాదనియును వివరించిరి కాని యదియును నిస్సారమనియే పరిశోధనలు తెలుపుచున్నవి. ఆదినుండియు మనదేశమున బరంపరగ నిలిచియున్న "బ్రాహ్మీ" లిపియే అశోకుని నాటికి "పాలిలిపి" గాను తర్వాత, నాగరిగాను పరివర్తనమందినది, లేఖకుల భేదమును బట్టి బ్రాహ్మియే యిప్పటి "తెలుగు, కన్నడ, తమిళ, బంగాళా, గుజరాతి, గురుముఖు" ల లిపుల క్రింద మారినవి. అటులే బ్రాహ్మణోపనిషత్కల్పసూత్ర దర్శనశాస్త్ర మహాభారత రామాయణాదులను చాటుటలో వేలయేండ్లు గతించినవి కావున వేదములోని మహాసంస్కృత భాష కొంత బరివర్తనమైనది. అంతమాత్రమున వేదభాష సంస్కృతము కాదన వీలులేదు. నన్నయ నాటి యాంధ్రభాషకు వీరేశలింగముగారి యాంధ్రభాషకు భేదమున్నను వానిని యాంధ్రేతర భాషగ జెప్పుట పొసగదు కదా! శ్రుతిస్మృతి వ్యాకరణాదులలోని యనేకప్రమాణములు సంస్కృతమునకు నాదినుండి లిపియున్నటులను సంస్కృతమే ప్రపంచమందలి ప్రాచీనభాషయనియును సమర్థించుచున్నవి. కాగా నిటీవల సింధు దేశమందలి ,,మోహనజోదారో,, యను స్థలమందు లభించిన యత్యంతప్రాచీన ముద్రికలందుసైతము ,,సంస్కృతభాష (ఈ విషయమున నింక బరిశోధనలు జరుగుచున్నవి) యుగపడుటచే భారతేతిహాసమున నూతన్నయుగ మారంభమగు సూచనకలదు.

సంస్కృత వాఙ్మయ మపారసాగరమువలె మహావిస్తృతమైనది. అన్వేషించినకొలది సాటిలేని యనర్ఘరత్నము లెల్లప్పటికిని లభించుచునేయున్నవి. కేవలవైదిక [మంత్రబ్రాహ్మణోపనిషత్] సాహిత్యమే వివిధజ్ఞానసంపన్నమై మానవజీవితమునకు పరమావశ్యకముగ నున్నది. ఆగమము (శైవ వైష్ణవ శాక్త సంహిత) లు విజ్ఞానాభివృద్ధికి బరమావశ్యకము లనుటలో సందియములేదు. న్యాయ వైశేషిక సాంఖ్య యోగ మీమాంసాదిశాస్త్రములు భారతీయుల సునిశిత బుద్ధివైభవమునకు నిదర్శనము. శిక్షా వ్యాకరణ చ్ఛందోలంకార వాఙ్మయము భాషాశాస్త్ర విశారదతకు బరమశరణ్యము. జ్యోతిషాయుర్ధనుర్వేదాది శిల్పశాస్త్రము లార్యుల మహానైపుణ్యమును బ్రకటింప జాలియున్నవి. స్మృతిపురాణ మహాభారతాదు లార్యుల ధార్మికతకు దర్పణము. కావ్యనాటక సంగీతాదులు భారతీయ సుకుమారుల యానందమయ జీవిత స్ఫూర్తికి భండారములు.

విశ్వవిజ్ఞానమునకు నిలయమగు సంస్కృతభాషను, ప్రపంచమందలి కుశలమతులగు విద్వాంసులెల్లరును సముచితముగ గొనియాడిరి భారతదేశముయొక్క యితిహాస పరిశీలనమువలనను సంస్కృతము పురుషార్థప్రదాయిని స్పష్టమగుచునేయున్నది.ని ఇది యలౌకికమనియును వ్యవహారమనియును గొందఱు గొణుగుచుందురు చాణక్యుని యర్థశాస్త్రమును శుక్రకామందకాది నీతిశాస్త్రములను ధర్మశాస్త్రమందలి విజ్ఞానేశ్వరుని మితాక్షరవ్యాఖ్యను, పరాశరమాధవవీరమిత్రోదయ వివాదరత్నాకర కాలమాధవాది గ్రంథములను పరిశీలించినవారు సంస్కృతభాషయొక్క లౌక్యమును తప్పక దెలిసికొనుటయేగాక ప్రాచీనకాలమున నీభాషయే రాజభాషగనుండెనని యంగీకరించక మానరు.

సంస్కృత భాషాగ్రంథము లీకాలమున దేశభాషలలో విరివిగ ననువదింపబడుచున్నను అనర్థములు ప్రచారమగులచేత సత్యవార్తలను దెలిసికొని దేశచరిత్రలు నిర్మించుటకు సంస్కృతాధ్యయనము పరమావశ్యకముగ నున్నది. ఆర్యజాతియొక్క, ఆదర్శము జాతీయత, సభ్యత సత్త్వము, సంస్కారము, సాహిత్యము, స్వరాజ్యము మున్నగునవి జీవించి యుండవలయునన్నచో సంస్కృత భాషాధ్యయనము తప్పనిసరియే!

సంస్కృత విద్యారక్షణార్థమై దీక్షను బూనినది నాడును నేడును కాశీక్షేత్రమే! స్వధర్మమని సమస్తకష్టములనుసహించి యద్వితీయ పాండిత్యమును సంపాదించి సంస్కృతమును రక్షించిన బ్రాహ్మణజాతి నెంత, ప్రస్తుతించినను బుణము దీరునటులులేదు. కాశీ కలకత్తా పట్నా నగరములలోని గవర్నమెంటు సంస్కృత కాలేజీలు సంస్కృత విద్యాప్రచారమునకు గంకణము గట్టుకొని యథాశక్తిగ బాటుబడుచున్నవి. లాహోర్ లఖనో, మద్రాస్ మైసూరు, ఆంధ్ర హిందూ యూనివర్సిటీలలోను సంస్కృతప్రచారములు జరుగుచున్నది. మరియు ననేక దేశీయసంస్థానాధిపతులును, సంస్కృతభాషాసేవను గావించుచున్నారు. ఇట్టివారిలో బరోడా తిరువాన్కూరు మైసూరు కాశ్మీరము మహారాజులగ్రగణ్యులనుటలో సందియములేదు—ఇటీవల జర్మనీదేశనాయకుడగు హార్ హిట్లరుగారుసైతము తమ రాష్ట్రప్రజలందరి సంస్కృతమును తప్పకజదువవలె [Compulsory] నని శాసించుటేగాక సంస్కృతపరీక్షల నేర్పరచి బహుమానముల నివ్వదలంచినారట! ఆమహాసును భావుని సంస్కృతభాషాప్రేమను స్మరించియైనను భారతీయులు సిగ్గుపడవలసియున్నది. మనదేశమందలి కొన్ని స్కూళ్లలో కొంత సంస్కృతమును జదివింతురుగాని యదియనివార్యముగానందున క్రమముగ నాదరముతక్కువకాగా సంస్కృతమును నిందించువారు సైతము బయలుదేరుచున్నారు.

ఇక మన నిజామాంధ్రరాష్ట్రమున నోరుగంటి రాజులకాలమున సంస్కృతభాషాభివృద్ధి విశేషముగనుండెనేమో కాని ప్రస్తుతము సాధారణముగ కావ్య నాటకములను జదివినవారు దొరకుట గష్టముగనున్నది. గద్వాల సంస్థానాధిపతులింతమాత్రముగనేని సంస్కృతపండితుల బ్రోత్సహింపనిచో నీపాటికి నిచ్చోటిసంస్కృతము "కీర్తిశేష" యయ్యెడిదే! పదిసంవత్సరముల క్రితము సజ్జనశ్రేష్ఠి శంకరన్నయను వీరశైవమహాభక్తుడొకడు స్వకష్టార్జితమగు నొకటిన్నరలక్ష రూపాయీలను దానముగనిచ్చి యాదగిరి (గుల్బర్గాజిల్లా)లో నొకసంస్కృత కాలేజీని స్థాపించి కీర్తిశేషుడయ్యెను ప్రస్తుతమునిజాము రాష్ట్రములో "భాస్నీపాఠశాలా నిషేధశాసన" ము బుట్టుటచే కొన యూపిరితో నిచ్చోటనేని తలదాచికొనియున్న సంస్కృత పాఠశాలలు మరణాసన్నములగుచో నాశ్చర్యములేదు:—ఏదియెటులున్నను విశ్వవిఖ్యాతమగునిజాంరాష్ట్రమున సర్కారువారి సంస్కృత కళాశాల లేకపోవుట హైదరాబాదీయుల "కళంక" మో హిందువుల "దురదృష్ట" మో యనకతప్పదు. ఆయుర్వేదమువంటి యావశ్యకశాస్త్రప్రచారముకొరకైనను సంస్కృతాధ్యయనము గావలసియున్నది. ఉస్మానియా యూనివర్సిటీకి మహాభివృద్ధి కలుగనున్నదని వార్తలు జెప్పుచున్నవి. అట్టితరి ధనమున కుబేరసములగు శ్రీ నిజాం ప్రభువరేణ్యులు సంస్కృతకళాశాలను స్థాపించి దానమునను "కర్ణకల్పులు" కాజాలరా! హైదరాబాదు నాయకులును యూనివర్సిటీ యధికారులును నీవిషయమునదమకర్తవ్యమును తప్పక పాలింతురనియే నిశ్చయముగ విశ్వసించుచున్నాను.



పురపాలకసంఘ ప్రాతినిధ్యము

మ॥ రా॥ శ్రీ గో॥ సంపాదకులకు—

అయ్యా!

ప్రస్తుతము నిజాం రాష్ట్ర రాజధానియగు హైదరాబాదు నగరమున పురపాలకసంఘపు ప్రజాపక్ష ప్రతినిధుల యెన్నికల సమస్య ముఖ్యాతిముఖ్యమై యున్నది. యీ స్వరూపపు యెన్నికలు జరుగుటకిదే ప్రప్రథమమగుటచే నగరవాసులలో అధికసంఖ్యాకులకు వారికి ఎన్నికలనగా నేమి! ఎన్నికలకు నిల్చుటకర్హులెవరు? వారు తమకుజేయు యుపకారమెద్ది? యను ముఖ్య విషయములు సైతము తెలియని చెప్పనచో యతిశయోక్తి గానేరదు. ముఖ్యముగా నగరప్రజలయందధిక సంఖ్యాకులగు ఆంధ్రప్రజలకు యీవిషయములను తెల్పుటకు వారి సమ్మతులను (ఓటులను) సక్రమ పద్ధతులపై వినియోగించుటకు ప్రోత్సాహపరచుట ముఖ్యమైన కార్యమైయున్నది. ఎన్నికల కింకను కొన్ని మాసముల గడువు యుండియున్నను అప్పుడే అభ్యర్థులుగా నిలిచినవారు—వీరర్హులా? అనర్హులా? వీరు నగరమునకును, నగరవాసులకును యేవిధమైన హితమొనర్చిరో? లేదో? యను ముఖ్యవిషయములు యోచింపకనే- ఆయాప్రాంతముల నివాసులయొక్క సమ్మతి వాగ్దానమును గైకొనుచున్నారు. ఇట్టిసమయంబున స్థానిక ప్రజానాయకులు నగరవాసులకు వారి హక్కులను గోచరింపచేయవలసియున్నది. ఇందుకొరకై ప్రజాబహిరంగ సభ సమావేశ పరుపవలసియుండును. కావున గవర్నమెంటు వారి సమ్మతి ప్రభుత్వాజ్ఞ రెండేసారి యొక సంఘపక్షమున పురపాలక సంఘపు యెన్నికల విషయములో గైకొనవలసి యుండును. కావున ఆంధ్రుల ప్రాతినిధ్యభారము వహించు కేంద్రసంఘ కార్యకర్తలు ఆంధ్రులకు తమ సమ్మతులను క్రమపద్ధతులపై వినియోగపరచుటకు ఇట్టి బహిరంగసభల సమావేశములను పూనుకొనెదరుగాక! ఇట్లు చేసినచో పైసంఘమునందు ప్రజాహిత కార్యములనొనర్చుటయందు వెనుకంజవేయనివారలను కాకుండ ఏ మాత్రపు కాని సదస్యులు కాలేరు. కాకపోయిన యెడల తమ విధ్యుక్త ధర్మముల నిర్వహించువారును నగుదురు.

"ఆంధ్రుడు"

జిల్లాలకు మునిసిపాలిటీలు

మ॥ రా॥ రా॥ శ్రీ॥ గోలకొండపత్రికాసంపాదకులకు.—

అయ్యా!

గోలకొండపత్రికయొక్క ఇటీవలి సంచికలో "అల్వారు" సంస్థానమున డిస్ట్రిక్టు మునిసిపాలిటీలు పెట్టుటకై యొక చిత్తుశాసనము సిద్ధముచేయబడి ప్రజాభిప్రాయమును ప్రభుత్వమువారు కోరినట్లు చెప్పబడినది. అల్వారు సంస్థానము మనరాష్ట్రముకంటె చాల చిన్నది. ఇది రాజపుత్ర స్థానములో కలదు. ఇచ్చటి ప్రభువునకు ౧౫ ఫిరంగుల (తోపుల) మాత్రమే సన్మానమునకై కలవు. మ. ఘ. శ్రీమాన్ ప్రభువుగారికి ౨౧ ఫిరంగుల సన్మానమును బ్రిటిషు ప్రభుత్వమువారు అంగీకరించియున్నారు. అట్టిచో అల్వారులో డిస్ట్రిక్టు మునిసిపాలిటీలు ఏర్పాటు అగుచున్న కాలములో నైనా మనరాష్ట్రములో జిల్లాల మునిసిపాలిటీలు ఉండకూడదా? తప్పక ఉండవలయును. ఇప్పుడు జిల్లాలలోను, కొన్ని తాలూకాలలోను ఇంజనీర్లు పనులు చేయుచున్నారు, కొలువులు చేయుచున్నారు. కాని మునిసిపాలిటీలు లేవు. అనగా అట్టిపన్నుల ద్రవ్యము పన్నునిచ్చువారి ప్రతినిధులవలన, వారి యిష్టానుసారము వ్యయపరుపబడుటలేదు. ఇది స్థానిక స్వపరిపాలన సూత్రములకు భిన్నము. కనుక తమరును ఇతరపత్రికలును మనరాష్ట్రముకొరకూడ జిల్లా మునిసిపాలిటీలు అవసరమని దయామయులగు మన ప్రభుత్వము వారికి నచ్చచెప్పి ఈనూత్నపు కొద్దిసంస్కరణములైనను దేశీయరాజ్యములలో నాయకమణి యనదగు మనరాజ్యమున జరుగునట్లు చూడ ప్రార్థన.

ఇంటిపన్నిచ్చు జిల్లావాసి

సికింద్రాబాదు జిల్లాలో కల్లు-సారా కొట్లు

మ॥ రా॥ రా॥ శ్రీ గోలకొండపత్రికాధిపతిగారికి:—

అయ్యా,

నవనాగరికత అన్నివిధముల మించినను కొన్ని దురభ్యాసములు ప్రజలను పూర్వమువలెనే బాధించుచున్నవి. అటువంటి దురభ్యాసములలో త్రాగుడు ఒకటియైయున్నది. ఈ దురలవాటువల్ల ఎంతమందికి ద్రవ్యనష్టము, గౌరవనష్టము, మానవనష్టము కలుగుచున్నదో, చదువరుల కెల్లరకు విశదంబె. ఆయలవాటును తొలగించచేయుటకు, ప్రజాభిమానులు, దేశాభిమానులు పూర్వమునుండి ప్రయత్నము చేయుచునేయున్నారు. మతప్రకారము చూచినను కల్లు, సారా మొదలగు మత్తుపదార్థములను హిందువులైననేమి, మహమ్మదీయులైననేమి, వర్జింపవలెను. అయినను త్రాగుబోతులసంఖ్య తక్కువైనట్లు అబుకారీపన్నుల బట్టిచూచిన తోచదు. పురాతన సంవత్సరములనుండి యున్న ఈదురభ్యాసమును కొలదికాలములో మాన్పివేయుట కష్టసాధ్యము. కాని కొంతవరకు ఈ అలవాటును గొప్ప ప్రయత్నముల వలన తగ్గించవచ్చును.

సర్వసాధారణముగా కల్లు-సారాకొట్లు అన్నిపట్టణములలో, ఊరియవతలనే గవర్నమెంటువారు నియమించుదురు. ఇట్లుచేయుటలో గవర్నమెంటువారు ప్రజాక్షేమమును కోరువారైయున్నారు. ముఖ్యమైన లాభమేమన, మొదటిది సభ్యులు యీదురలవాటుపాలు గాకుండుట, రెండవది, దూరమునకు నడిచి యలవడిన వారుసహితము సంతవిస్తారముగా అకొట్లకు వెళ్లకుండుట మరియు ఊరిమధ్య యీకొట్లు యుండుటవలన పిల్లవాండ్రు, త్రాగుబోతులను, వారి దురభ్యాసములను గాంచి వారును యిటువంటి దురభ్యాసముల పాలగుట, సాధ్యము. బాలురకు చిన్నతనమున మంచియలవాట్లు పడుట యావశ్యకము, కావున వారు నివసించు స్థలములో యిటువంటి కొట్లుండుట మహాముప్పు. యీవిషయము, మిగులించి కేవలము కల్లిదండ్రులే పాటుపడవలెనని యున్నను గవర్నమెంటువారు కొంతతోడ్పడుట యుచితము.

సికింద్రాబాదు యిప్పటికే గొప్పపట్టణమైనను యింకను యభివృద్ధి చెందుచున్నది. యిచ్చటనుండి ముఖ్యమైన రోడ్లలోను, పట్టణము మధ్యలోను, కల్లు-సారాకొట్లు అగుపడుటవల్ల పలకరింపు రావడములేదు సే. యీరోడ్లలో త్రాగుబోతులసంఖ్య అధికముగా నున్నట్లు యూహించుట సహజము. అదియుంగాక కల్లు-సారాకొట్లు ఊరిమధ్య యుండుటవల్లప్రజలకెంత కష్టముకలుగుచున్నదో రాత్రులయందు ఆమార్గములవెళ్లువారికి యెల్లరకును, తెలిసినవిషయమే. ఆకొట్లవద్ద సాయంకాలము గుమిగూడువారచేకలుగపడుటవల్లను, కొట్లలో ధ్వనులు లేకుండుటవల్లను, వారి పట్టికలోడు వ్యాపింపకడను కట్టించును. ఆమార్గమునబోవువారికి, స్త్రీలకు ఎంత అగువారికి యెల్లరకును తెలిసినవిషయమే. ఆకొట్లవద్ద, సాయంకాలము గుమిగూడువారలచేత అగుచుండు, రోడ్డు యిరుకైనదిగదా యున్న తలంపు యిందుకైనను లేక త్రాగుబోతులు ఆబాట పోవువారితో పోట్లాటలు కలిగించుకొనుట మనము చూచుచునేయున్నాము. అప్పుడప్పుడు యిటువంటి చోట్లలో ప్రమాదములుకూడ జరుగుచున్నవి. కొన్నిమాసముల క్రితము సికింద్రాబాదు తాడీబజారులో టాంగాబండికి కట్టియున్న గుఱ్ఱము, ఒక మనుష్యుని చెవులు కతిచినట్లుమన్నా ఆకేసు విచారణకోర్టులో జరుగుచున్నట్లున్నది 'బులెటిన్' పత్రిక తెలుపుచున్నది. యిటువంటి ప్రమాదములు జరుగకుండుటకు అవకాశము నియ్యకుండిన నొ యెంతమంచిది?

సికింద్రాబాదులోయున్న యిటువంటి రోడ్లు యేవియనగా — తాడీబజారు, మార్కెట్ వీధి, షుక్రవారపుఱోడు సెయింట్ మేరీసు రోడ్డువకు సమీపముగావున్న సెకండ్ బజారు రీజెమెంటల్ బజారు మొదలగునవి పైచెప్పబడిన రోడ్లు పట్టణములో ముఖ్యమైన నిగుటచే సదా మనుష్యులు, బండ్లు, మోటర్లు మొదలగునవి దారిన పోవుచునే యుండును. కావున రోడ్లను, పరిశుభ్రముగాను, వీలైనంతవరకు నిశాలముగాను, యుంచుట, అధికారుల కర్తవ్యమైయున్నది. అట్లుచేయుటకు గాను, గవర్నమెంటువారు కల్లు-సారాకొట్లను ఆయాచోట్లనుండి తీసివేయించి, వీలైనయెడ పూర్తి యవతలనో, లేనిచో మరుగుగానుండుచోట్ల నియమించిన ప్రజలకు యెంతయో మేలుచేసినవారగుదురు. అధికారులు ప్రజలశ్రేయస్సును తమశ్రేయస్సుగా తలంచువారు గాన చిరకాలములో, ఈలోపమును సరిచేయుదురని కోరిక.

సికింద్రాబాదు హైదరాబాదులలోయున్న ప్రజాభిమానులు కొందరు కొన్ని సంవత్సరముల క్రితము ఒక మితపానసంఘమును మరియుదాని బ్రాంచీలను యేర్పరచినారు. ఆరంభములో చాలా యుత్సాహముతో ఆసంఘమువారు పాటుపడినారు. కల్లు-సారాలకు అలవడినవారిని ఆదురభ్యాసమునుండి తొలగించచేయుటకు ప్రయత్నములుకూడ సలిపినారు. అదియెనప్పటి యింకను ౪-౫ సంవత్సరములు మితపాన సంఘాభిమానులు పాటుపడిన చాలవరకు జయముపొందియుండురు, కాని సభ్యులు మునుపటివలె అంతశ్రద్ధ కనబరచుటలేదు. కావున, అట్టివంటివారివల్ల యిటువంటి ఉద్యమముల అభివృద్ధిచెందవు. ఇంతవరకు పైసంఘమువారు కల్లు, సారాకొట్లనుగూర్చి విషయమై యేమియు శ్రద్ధచూపినట్లు తోచదు.

సంఘసభ్యులు, ప్రజాశ్రేయస్సుగోరువారు గొప్పపదవుల నలంకరించువారు పైవిషయమైకాను బాగుగా యోచించి, తమ తీర్మానముల నధికారులకు తెలియపరచి, వారికి తగుసహాయమొసంగి కల్లు- సారాకొట్లను సరియైనచోట్ల నియమించుట యుచితము.

సికింద్రాబాదు దక్కన్ ౧-౨-౬-౩౮

ఇట్లు
మర్లా సర్వారావు

పండిత రామచంద్రజీగారిపై ఫౌజ్దారి అభియోగము

హల్లీఖేడు ఆర్యసమాజ వార్షికోత్సవములో మతదూషణ నేరము

బీదరులో మున్సిఫ్ గారియెదుట విచారణ

గులాం ఖాదరు సా॥ పోలీసు ముంతజము ప్రమాణము చేసి చెప్పిన సంగతులు:— ఇక్కడ ఉన్న నిందితులను ఎరుగుదును. వీరిపైన నేను ౧౩౪౬ ఫ॥ ౧౫ర దఫాల ప్రకారము నేరమును ఆరోపించి, అధికారుల యొక్క అంగీకారముతో విచారణ జరిపినాను. హల్లీఖేడ్ ఆర్యసమాజము యొక్క మంత్రియగు మాణిక్యరావు, వికారాబాదు అవ్వలు తాలూకదారు కచ్చేరినుండి ౯ ఆబాన్ నుంచి ౧౨ ఆబాన్ ౧౩౪౬ ఫ॥ వరకు కేవలము మతసంబంధమైన సభలు జరుపుటకు సెలవు తీసికొనియుండెను. ఆ సెలవు ఆ షరతుతోనే ఇయ్యబడెను. కాని ౧౦ ఆబాన్ ౧౩౪౬ ఫ॥ నాడు నిండు సభలో, ప్రశ్నోత్తరములు జరుగుచున్న సందర్భములో ఇప్పుడున్న ౪వ నిందితుడు ఈ ప్రశ్న చేసెను: “మాంసము మానవుని ఆహారము కాదా? కాకపోతే మనుష్యుడు మాంసమును ఏల తినుచున్నాడు? తినవలెనని శాస్త్ర ప్రమాణము కలదా? ఉన్నదా?” ఇప్పుడున్న ౧వ నిందితుడు జవాబు చెప్పెను “అనుటకేమి మానవులు అశుద్ధమును తినెదరు. ఇప్పుడు పాయఖానాలేనట్టి ౨వ నిందితుడు ఇట్లనెను “కోనవరత్న” (?) ఇంగితము లేనిపిల్లలు అశుద్ధము తినెదరు: పంటికి పూసుకొనెదరు. కాని బుద్ధిమంతులగు మానవులు మాంసము తినరాదు.” అదియేమి రాత్రివేళ జరిగిన సభలో, ఇప్పుడున్న ౪వ నిందితుడు రాజకీయములకు పాటలు పాడెను. ఆ పాటల లో బ్రిటిష్ ప్రభుత్వము కఠినముగా విమర్శింపబడెను. తరువాత ౧వ నిందితుడు ఖురానుషరీఫును వేదములను తారతమ్యము చూపుచు అపౌరుషేయ పుస్తకము లన్నిటికిని వేదమే తల్లివంటిదియనెను. “అపౌరుషేయములని చెప్పబడు పుస్తకములన్నియు మానవనిర్మితములే, వేనిక ఆచరణ యోగ్యములు కావు. ఖురానుషరీఫు రాత్రివేళ దిగినది. రాత్రివేళ దిగినదానిని జనులూహించుకొనవచ్చును.” అని పరిహాసముగా అనెను. దీనిపైన పకపక నవ్విరి. ఇతరమతములు సనాతనధర్మమునుగూర్చికూడ కఠినముగా మాట్లాడెను. మహమ్మదీయ క్రైస్తవమతములను బుద్ధిపూర్వకముగా నిందించెను. ౩వ, ౪వ నిందితులు ఇతరమతములను నిందించు ఉద్దేశముతో బుద్ధిపూర్వకముగా ప్రశ్నలు చేసియుండిరి. వానివలన సనాతనధర్మీయులకు మహమ్మదీయులకు ఉద్రేకము కలిగినది. వారి కి దుఃఖము కలిగినది. శాంతభంగము ౧౪౩ వ తారీఖువరకు నిందితులు స్థగితము చేయదలచి యుండిరి. ఊరేగింపు చేయగోరియుండిరి. కాని వికారాబాదు న్యాయస్థానమునుండి జాబితా ఫౌజ్దారి యొక్క దఫా ౧౫ర ప్రకారము నిర్బంధింపబడిరి. ౧వ నిందితుడు పరారీఅయ్యెను. అటుతరువాత ఈ సభ జరిగినది...

దీనిలో గస్తీనిషాన్ ౫౨ తా॥ ౧౬ ౧౩౪౭ ఫ॥. (జరీదా పీలా మియాజిల్లు ౧౯ పుట ౯ తా॥ ౨౭ ౧౩౪౭ ఫ॥) గస్తీనిషాన్ ౨౩ తా॥ ౧౪ ౧౩౪౭ ఫ॥. (మజ్మూయె అహకాము సర్కారుయాలీ.) పుట ౧౪ యొక్క నియమములు ఉల్లంఘింపబడినవి. జరీదా పీలా మియాజిల్లు ౨౫ తా॥ ౧౩ ౧౩౪౬ ఫ॥ ఉల్లంఘించబడినది. దరఖాస్తుతో హితముగా ౧౧ కాగితములు దాఖలు చేయుచున్నాను. వానిని రికార్డులో చేర్చుకొనప్రార్థన. నిందితులకు పైన చెప్పబడిన తాజీరాతు దఫాల ప్రకారము శిక్ష యియ్యవలెను. చివరకు ఉల్లేఖింపబడిన జరీదా ప్రకారము శిక్ష విధించవలెను. (వాఙ్మూలము పూర్తియైనది.)

[illegible] జరగా జమ్మిగాము [illegible] పోలీసు చెప్పిన సంగతులు —

[illegible] విషయం

[illegible] [ప్రకాశ్యము] చేయుటకై హ[illegible] ఐదవదర్జా మేజస్ట్రేటువద్ద సెలవునకై దరఖాస్తు ఇచ్చి యుండలేదు. [ఎక్సి ౩ ముశాసిలా చూచి, ఆ సెలవు] దీని ప్రకారము అవ్వలు తాలూకదారు కచ్చేరీనుండి సభజరుపుటకు సెలవు ఇయ్యబడియుండెను. దీనితరువాత ఎక్సి. ౫ అయిన ఇష్తెహారు [ప్రకటన] ఆర్య మాణిక్యరావువలన జారీచేయబడెను. పైముశాసిలాలో, రాజకీయములకొరకై సభకు సెలవు అవసరము లేదని వ్రాసియున్నది. నేను ఈ ముశాసిలాను, హుకుముగా భావించుచున్నాను. ఈ హుకుమును ౧వ నిందితుడు ఆర్యులను జారీచేసిరి. అవ్వలు తాలూకదారు కచ్చేరివారు తహసీల్దారునకు తెలియజేసిరి. పోలీసు మొహతమీమునకు, నిందితులకును తెలియజేసిరి. మంత్రిగారు ప్రకటనద్వారా ప్రకటించిరి. కనుక పైహుకుమును నేను “ప్రకటింపబడిన హుకుము”గా భావించుచున్నాను. ౧వ నిందితుడు ఉత్తరముల ద్వారా ప్రకటించెను. సనాతనధర్మీయులనగా విగ్రహములపూజించువారు నాకు తెలిసినదానిబట్టి ఈమాటచెప్పుచున్నాను. పైన చెప్పిన ప్రశ్నోత్తరములను నేను స్వయముగా విన్నాను. ఇతరులుకూడ వినియున్నారు. అలీముద్దీన్ ఖాన్ ముంతజముకూడ విన్నాడు. వానినోటులో యీసంగతి వ్రాయబడియున్నది. నేనానోటు చూచినాను. నోటుసాంతము ఉర్దూభాషలో వ్రాయబడియున్నది. అబ్దుల్లాఖాను కూడా నోటుచేయుచుండెను. ఆర్యసమాజము పక్షమున ఎవరైన నోటు చేయుచుండిరో ఏమో, నేను చూడలేదు. నేనేప్రకారము వ్రాసినానో అశబ్దములలోనే ప్రశ్న చేయబడియుండెను. వేదమతమువారలో ఇట్టిప్రశ్న చేయబడదగినదన్న. నాకు హిందీభాషరాదు. సంస్కృతభాష తెలుసుకొనగలను కాని మాట్లాడజాలను. నాకు ఇంగ్లీషు సామాన్యముగా వచ్చును. ఆర్యసమాజముయొక్క గ్రంథములు సంస్కృతభాషలోనున్నవి. ఈసభఅంతయు ఉర్దూభాషలో జరిగినది. ఉర్దూలో ఏదైనాశబ్దము అందరికి తెలియునదిగా ఉండనిపక్షమున సంస్కృతములో దానిని అనువాదించుచుండిరి. ౨వ నిందితుడు ఆర్య సమాజముయొక్క ఉపదేశకుడు. ఆయన ఇంగ్లీషుయిలాకా నిలాని. ఇతరమతస్థులతో ఈయన వాదవివాదము చేయుచుండువాడో కాదో నాకు తెలియదు. ఉమర్గా లో కూడా ఈ ౨వ నిందితుడు ఉపన్యాసము చేసియుండెను మరొక్కసారి ఆయన ప్రసంగము చేసినట్లు నేనెరుగను. “ఉపన్యాసము చేయవద్దు” అని నేను ౨వ నిందితునికి నోటీసు ఇచ్చియుండలేదు. ౨వ నిందితునిపైన ఈదఫాలన్నియు వర్తించుచున్నవి. ప్రజలలో ఆసహ్యభావము, ద్వేషము, విప్లవము వ్యాపింపజేయుట, ప్రభుత్వముపైన ప్రచారము చేయుట (ప్రోపగాండ)

[illegible] సంగతులు [illegible] ప్రశ్నోత్తరములకు [illegible] ఏకపక్షముగా [illegible] యుండెను. [illegible] జరిగినది. సభయొక్క ప్రోగ్రాము నాకు [illegible] లేదు. సభ జరుపునప్పుడు చెప్పుచుండెడిది. కాని నా ప్రకారము అసలు జరుగుచుండుటలేదు. ప్రశ్నోత్తరసమయమున కు సుంటిని. వచ్చుచుపోవుచు ఉంటిని. మాంసమునుగురించి జరిగిన సంభాషణయంతయు ఇతరమతస్థులు ఆహ్వానింపబడియుండిరి. మాణిక్యరావు ప్రాతఃకాలముగా ఆహ్వానించియుండెను. సనాతనధర్మీయులకుగూడ ఆహ్వానపత్రికలు వచ్చియుండెను. “ఈ సభాచర్యలు మాకు అంగీకారములు కావు” అని సనాతన ధర్మీయులతరఫున ఒక నివేదన (?) అర్పింపబడియుండెను. సభాచర్యలన్నియు వ్రాసికొను ఏర్పాటులు పోలీసువారివలన చేయబడియుండెను. సనాతనధర్మీయులు అనేకులు సభలోనుండిరి. కాని వారిలో ఎవరిపేరును నేను చెప్పజాలను. తురకలలో, వకీళ్లు, వర్తకులు, ఉద్యోగస్థులు, వ్యవసాయకులు సభలోనుండిరి. కొందరు ఉదయమునను, కొందరు మధ్యాహ్నమునను కొందరు సాయంత్రమునను ఉండిరి .... మొదటి, తరువాతి సభకు స్థాపకుడు ౧వ నిందితుడును దరఖాస్తుదారు సదరు మాణిక్యరావును అయియుండిరి మొదటి సభనుగూర్చిన దరఖాస్తు తహసీలులో ఇయ్యబడినది. ౪వ నిందితుడు వకాలతునామా ఇచ్చియుండెను. కాని మూలకారకుడు ఆయనయే. నేను దీనిని రుజువుచేయగలను. “సెలవులేకుండా మేముసభచేయము” అని ౪వ నిందితుడు దరఖాస్తు ఇచ్చియుండెనేమో నేనెరుగను. ముఖ్యమును ప్రకటించినవారి పేర్లు పట్టీలో వ్రాయబడియున్నవి. ఇతరులు కూడ విచారణను ప్రకటించిరి. ప్రశ్నోత్తరముల సమయమున, రెండుమూడు వందలజనులుండవచ్చును. తురకలు, ౧౦ లేక ౧౫ లేక ౨౦ మంది ఉండవచ్చును. క్రైస్తవుడు ఒక్కడును లేడు. సనాతనధర్మీయులు ౧౫ లేక ౨౦ మంది ఉండవచ్చును. చుట్టుగోడ గజమో అర్ధగజమో ఎత్తుకలదై యుండెను. దానిలోపల సభజరిగెను. (జరహ పూర్తి అయినది.)

మూడవనిందితుని పక్షమున జంకోటు జవాబుగా ముంతజం సా॥ పోలీసు చెప్పిన సంగతులు:—

౩వ నిందితుడు నామీద దరఖాస్తు ఇచ్చిన సంగతి నేనెరుగను. నేను ౩వ నిందితునిమీద దఫా ౧౫౮ ప్రకారము రిపోర్టు చేసియుంటిని. వికారాబాదు అదాలతులో ౩వ నిందితుడు నిర్బంధమునకు లోబడెను. నిజమగు సంగతులు రిపోర్టులో తెలుపబడియుండెను. దానిపైన తలాషీవారంటు అదాలతునుంచి దొరికినది. రిపోర్టులో జిల్లాలను నిర్ణయించలేదు. దానిపైన తలాషీవారంటు అదాలతునుంచి దొరికినది. రిపోర్టులో జిల్లాలను నిర్ణయించలేదు. నేను ఆయుధముల వర్తకము చేయను. కుంజ్గ్రామపు పట్వారీకి నేనుపిస్తోలు అమ్మలేదు. ౧౨ నెంబరు తుపాకిని నేను అమ్ముటకైలేదు. మాణిక్యప్రసాదు వకీలుతో దానిని అమ్మమని చెప్పియుండలేదు. మహమ్మద్ తోకూడా అమ్మమని చెప్పలేదు. ఉగాదినాడు పండార పంచిపెట్టినందుకు వెంకటేశునిపైన ఇన్సిగాసా చేయలేదు .... ఆర్యసమాజికులపైన నాకు ద్వేషములేదు. ఈ మొకద్దమాలోని సాక్ష్యులు ఆ మొకద్దమాలో అనగా ౧౫౮ దఫా క్రింద నిందితులపైనచేసిన మొకద్దమాలో సాక్షులుగా ఉండలేదు. పితాజీ ఆర్యసమాజమునుండి తానే

[illegible] ఇతడు సనాతన ధర్మీయుడు, సర్కారీ నౌకరులు అరబ్బుల మొదలైనవారు ఈయనగారు మంచి వచ్చినపుడు [illegible] (అవిథముగా) సర్కారీ సలామీ జరుగును. ఆర్యసమాజ సిద్ధాంతముల పండితుడు ఎరిగియుండవచ్చును. కాని కేవలనిందకుని పద్ధతిని నేను ఎరుగను. ఆర్యసమాజ మతములో ప్రతమనిషి చేయవచ్చును ఆర్యమతములో ప్రశ్న మాంసమనగనేమి కాని ... ఆర్యసమాజమువారు యథార్థము తెలిసికొనుటకై మాంసమును గూర్చి పండితుని అడుగవచ్చునుకాని అడుగవలసిన పద్ధతి అదికాదు ఈ ప్రశ్న తురకలకు మనస్తాపము కలిగించుటకై అడుగబడినది సభలో మాంసముతనని ఆర్యసమాజమును ఒకడైనను లేడు. [జరహాపూర్తి]

హాలపనిందకుని పక్షమున జరహాను జవాబుగా ముంత జం సా॥ చెప్పిన సంగతులు.

పాటలీ రైసంతివరకు నోటు చేయబడినది మంచి చెప్పెలు అన్ని వ్రాసికొనబడినవి. రాజకీయవిషయము లేవో అవి ఇన్స్టిగాహాలో వ్రాయబడినవి. పాట ఉర్దూభాషలో నున్నది. ఉర్దూలో హిందీమాట ఏదియును రాలేదు మ॥ఘ॥వ ప్రభువుగారు ఇంగ్లీషుభాషకు మారుగా ఉర్దూను ప్రధానభాషగా ఏర్పరచినారేమా నాకు తెలియదు నారకాలవారికి తెలిసి యుండవచ్చును. ‚‚మనపద్ధతిపైన ఉండవలెను. ఇంగ్లీషుపద్ధతి ప్రకారము వర్తించుట మంచిది కాదు. అని పాటలోని సారాంశము నేను ఇంగ్లీషుపద్ధతి ప్రకారము వర్తించుట మంచిదని తలచుచున్నాను నామతముప్రకారము ఇంగ్లీషువారు అహంకారులు (గ్రంథముకలవారు) కనుక వారిపద్ధతి మంచిదని నాతలంపు. ఎవడైనా మనుష్యుడు ఇతరులను ‚‚మీ ఉత్త పద్ధతిప్రకారము నడుచుకొనుడు’’ అనిచెప్పినచో బాధలేదు. కాని ఎట్లా చెప్పకలెనో అట్లా చెప్పవలెనును [జరహాపూర్తి]

అయిదవ నిందితుని జరహా చెయలేదు. తరువాత సవాలు మొకద్దమ అనువది జరిగినది. వానికి జవాబుగా ముంతజం సా॥ చెప్పినసంగతులలో ముఖ్యమైనది . గస్తినిషాన్ ౨౩ ఉల్లంఘింపబడినది. దీనిప్రకారము మొకద్దమా జనుపుటకై ఆజ్ఞ అవసరములేదు, ‚‚ఏసని కూడా సెలవుపొందనిది ... గూడదనియు, సభలలో రాజకీయ ఉపన్యాసములు జరుగగూడదనియు, ఈగస్తిలో వ్రాసియున్నది.

ఈ అభియోగ విచారణ తిరిగి ముస్సిఫీలో ౨౯ అను ర్దాదువాడు జరుగగలదు

‚‚వైదికాదర్శ పత్రిక’’ నుండి

మోటారు బోల్తపడుట

ఆవురంగాబాదునుండి జాల్నాకు పోవుచుండిన యొక మోటారుబండి ఇటీవల బోల్తపడినది. ప్రయాణికులకు గాయములు తగిలినవి. ఒక డాక్టరు చెయి విరిగినది'

కాజీపేట ఉరుసు

ఎప్పటివలెనే ఈఉరుసు మహావైభవము గా అంకు నఫరుహాడుర్రాత్ర జరిగినది

మెదకులో నీటికొఱవు

ఇచ్చటిజనులకు మంచినీటికి చాలయిబ్బంది కలదని మైలు రెండుమైళ్లనుండి త్రాగుటకు నీరు తెచ్చుకొనవలసి వచ్చుచున్నదని. ౧౩౪౬ ఫ. లో ఇక్కడి నీటివసతులకొరకు మిస్టర్ షాల్ గారొక కమిటీ ఏర్పరచియుండిరట దానిసంగతి ఏమైనదో అయిదుసంవత్సరములు గతించెను ప్రభుత్వమువారిది వెంటనే గమనించదగిన యంబము'

తురకస్త్రీ ఉరిపోసికొని చచ్చుట

ఇల్లెందులో ఖాసింబీఅను స్త్రీ ఉరిపోసికొని చనిపోయినదని తెలియుచున్నది.

స్థానిక వార్తలు

పండిత రామచంద్రజీగారిపై మొకద్దమానుగురించి బ్రిటిషిండియాలో అపూర్వసంచలనము

ప్రతాప పత్రిక యిట్లువ్రాయుచున్నది,

“రామచంద్రజీ—ఆర్య సమాజోపదేశకులు చాలవిశాలభావములు అనుభవము కలవారు. అతనియుపన్యాసముచాల శ్రేష్ఠమైనది. ఇదివరలో హైద్రాబాద్‌లోనుపన్యసింపగా వారుఇస్లాముమతమునుగురించిన్యాయమైనట్టియు, సక్రమమైనట్టియు విమర్శనచేసెను. కాని యిస్లామీరియాసతు కట్టి దెబ్బను గిట్టును ? కావున ఇస్లాము మతదూషణ యయ్యెనని రామచంద్రజీపైననేకాక ఆర్యసమాజముపైననే చేయబడినది. కావున సమాజము లన్నియు నీవిషయమున జాగరూకులై తమ యసమ్మతిని వెల్లడించవలెను.”

హిందూమహాసభవారి అభిప్రాయము

డిల్లీలోని హిందూసభా మెంబర్లకు ఈ మొకద్దమావిషయము తెలిసినవెంటనే ఇండియాలోని సమస్తసభాశాఖలకు తమతమ యసమ్మతిని తెలుపుటకై హెచ్చరించినారు ప్రతిస్థలమున తీర్మానములుచేసి నిజాం ప్రభుత్వమునకు పంపుటకై కోరినారు మహాసభవారిట్లు నిజాం గవర్నమెంటుకు తారిచ్చినారు.

"ఆర్యసమాజము సుప్రసిద్ధ రామచంద్రజీపై మొకద్దమా చేసినవార్తవిని జనులలోఆందోళనము చాలకలిగినది. కావునవెంటనే పండిత్జీపైని మొకద్దమాను వాపసుతీసుకొనవలెనని కోరుచున్నాము. నిజాముప్రభుత్వ... మత ప...ము వహించదని ప్రకటించియుండిరి కాని యీచర్య తద్వ్యతిరిక్తముగానున్నది"

మహాత్మా స్వామీ నారాయణగారు

అఖిల ఆర్యజాతీయ సంఘాధ్యక్షులు మొకద్దమాను వాపసు తీసుకొనుమని తంతి యిచ్చినారు.

ఢిల్లీ

ఇచ్చట హిందువులందరు ... ఆందోళన పడుచున్నారు. నిజాం గారికి తంతిలిచ్చుచున్నారు.

లాహోరు

హిందూ సంఘమువారు నిజాముగారికి పెరమహజరు పంపినారు. హైద్రాబాదులోని సంస్కరణముల మెచ్చుకొనుచు హైద్రాబాదు రాష్ట్రములో నూటికి ౯౦ మంది వంతున హిందువులున్నారు. వారి హక్కులను గూడ దృష్టియం దుంచుకొనవలెను. ఉద్యోగములలో చాలకొలది హిందువులేయున్నారు. శాసనసభలలోకూడ యిదేగతి వచ్చినది. మరియు హిందువుల మత సభలపైనుండు సర్వ ఆటంకములను తొలగింపవలెను. వీరికి తమమతప్రచారములో స్వాతంత్ర్య మియ్యవలయును. పత్రికా స్వాతంత్ర్యము వాక్స్వాతంత్ర్యము ఇయ్యవలెను. ఈ ప్రకారముగా తంతియిచ్చినారు.

హోష్యారు ఆర్యసమాజమువారితీర్మానము

హోష్యారులో నొక గొప్ప సభ జరిగినది. అందితీర్మానము గావింపబడినది. ‚‚ఈ మహాసభ నిజాము హైద్రాబాదుగారితో మనవిచేయుట యేమన రామచంద్రజీపై మొకద్దమాను వాపసు తీసుకొనవలెను. అట్లుచేయకున్న ఈ కేసు విచారించుటకు ప్రత్యేకన్యాయ వర్గమును ఏర్పాటుచేయవలెను.

హిందూ మహాసభా పక్షమున గావించిన సభకు అధ్యక్షులగు దేశబంధు గుప్తగారు తమ యుపన్యాసములో నిజాం ప్రభుత్వమును చాల కఠినముగా తప్పుపట్టుచు ప్రభుత్వము నిట్లు మందలించెను ‚‚పండిత్జీకి మొకద్దమాలో తనసాక్ష్యమును వినుపించుటకు సరియైనఅనుకూలములు కలిగించని పక్షమున హిందూస్థానమందలి ఆర్యసమాజికులందఱును తమ తీవ్రమైన యసమ్మతిని వెల్లడింతురు. మరియు దేశమందు మూలమూలను ఆందోళనము గావింపబడును. ,,

హైద్రాబాదు

రామచంద్ర కేసులో ఆర్యసమాజ పక్షమున వినాయకరావు బారిస్టరుగారు వాదించుచున్నారు. బాజీకిషన్‌రావుగారు సికింద్రాబాదునుండి నిజాముగారికి యీకేసువిచారణలో ప్రత్యేక న్యాయాధికారి వర్గమును నియమించవలెనని తంతియిచ్చినారు.

పోలీసుకానిస్టేబిలునుచంపుట

...జిల్లాయందు మొమినాబాదు గ్రామములో ఒక చోరీసందర్భమున వివరములను విచారించుటకు కానిస్టేబిలు ఒకడు పోయియుండెను. ఈచోరీలోనే అనుమానస్థులుగా నెంచబడిన ౫ మంది ఆకానిస్టేబిలును లాఠీలతోకొట్టిరి. అతడు రక్తములో పడియుండగా మరణించెనని తలచి ౫ మంది అనుమానస్థులును పారిపోయిరి మరునాడు కానిస్టేబిలు ఆసుపత్రిలో చేర్చబడెను. కొట్టినవారు అరెస్టు చేయబడినారు. [ఆంధ్రపత్రికనుండి]

ఆర్థికదుస్థితివలన ౪౦౦ఎకరముల వ్యవసాయము మానుకొనుట

నాగర్కర్నూలు, జిల్లా మహబూబునగరులో ౪౦౦ ఎకరములు నున్నుట మానబడినవి. దీనికి ఆర్థిక దుస్థితియే కారణమని తెలియుచున్నది ఇదివరకిట్లే ఆర్థికదుస్థితివలన గోకవరము గ్రామస్థులుగూడ మానుకొనియుండిరి.

[ఆంధ్రపత్రికనుండి]

రామచంద్రజీవలన ౫౦౦రూ॥ జమానతు

౩౦ మే నాడు సాయంకాలము ౬ గంటలకు రామచంద్రజీగారు బీదరుస్టేషనులో దిగిరి. స్టేషనుకు సుమారు ౪౦౦ మంది వచ్చియుండిరి రైలు వచ్చిన వెంటనే వైదికధర్మ్‌కీజై అను ధ్వానములు మిన్నుముట్టెను రామచంద్రజీకి జై అని జయధ్వానములు చెలరేగెను పండిత్‌జీకి పూలహారములువేసిరి. మోటారంతయు పూలహారాలంకృతమై పెండ్లికొడుకు మోటారువలె నుండెను. దానిలో పండిత్‌జీ నెక్కించుకొని పెద్దపెద్ద బాజారులంతటను నూరేగించిరి.

౩౧ మే నాడు ప్రొద్దున పండిత్‌జీ మునిసిఫుకోర్టులో హాజరైరి. కోర్టంతయు జనులచే నిండినది అప్పుడు వకీళ్లు మున్నగు పెద్దలు రామచంద్రజీగారు చాలగొప్పవారు హిందువులలో వీరికిగౌరవము హెచ్చు కావున కోర్టువారును వారి గౌరవమునకు తగినట్లుగా చూడవలెనని కోర్టుకు దరఖాస్తుపెట్టిరి కాని మునిసిఫ్ సాహెబుగారు పెడచెవి బెట్టుటయే కాదు పండితుగారిని ౫౦౦ రూ॥ జమానతు, ౫౦౦ రూ॥ ముచ్చలికా యివ్వమని యాజ్ఞాపించిరి వెంటనే బీదరు సాహుకారియగు విరోబాయనునతడు దాఖలుచేసెను

౨ వ జూన్ నాడు మరల పేషీ అయ్యెను అప్పుడు ఆర్యసమాజముతరపున హైకోర్టులో నిగరానీ చేయబడును కాన అవకాశ మియ్యవలసినదని దరఖాస్తుపెట్టిరి. అందుపై ౨౧ అమర్దాదు నాటికి పేషీపెట్టిరి

మహారాజా బహదురుగారికి విందు

మైసూరుదివాను సర్ మిర్జాఇస్మాయీలుగారు మహాప్రధానమంత్రిగారికి గౌరవార్థము గత ౬ జూను నాడు గొప్పతోటవిందు చేసియుండిరి ఈవిందునకు గొప్పఅధికారులు అనేకులు వచ్చియుండిరి

ఇటలీ శిల్పులరాక

ఇటలీదేశపు శిల్పకళానిపుణులు ఇద్దరు తమ శిల్పములనమూనాలతో హైదరాబాదు వచ్చియున్నారు వీనిలో కొన్ని సుందరవిగ్రహాములు కలవు వీరువీనిని హైదరాబాదునందొక పురోద్యానమున ప్రదర్శింపదలచి యున్నారు

శ్రీమతి కమలాబాయి తిలక్

ఇనా హా కాలేజియొక్క ప్రిన్సిపాలు (అధ్యక్షురాలు) అగు కమలాబాయి తిలకుఅను విదుషీమణి గౌరవార్థము శ్రీయుత శ్రీపతిరావు పట్నేట్కరుగారు అల్పాహారవిందొసగిరి.

కరోడ్గిరిలో ద్రవ్యాపహరణము

అఫ్జలుగంజు టప్పాఖానాయొక్క కరోడ్గిరి శాఖలో కొందరు ఉద్యోగులు జవానులుకలిసి సర్కారిద్రవ్యము అపహరించిరట! దీనివిచారణ జరుగుచున్నది.

అదాలతు అధికారముల విభాగము

ప్రభుత్వసభవారియాజ్ఞ

విచారణసంఘమువారి నివేదిక

భావనామసంవత్సర కార్యవర్గ కార్యాలయమునందు తేది ౩౦ వ తేదినాడు దిగువగష్తీ జారిచేయబడినది —

అదాలతు ఇంతెజాము అధికారముల విభాగమును గూర్చిన విషయముపై పోలిటికల్ సెక్రెటరీ కార్యాలయముయొక్క ౧౩౪౨ వ అమర్దాదు ౨వ తేదినాటి (౪౬.౫) నంబరుగల మురాసిలనుబట్టి యొక సంఘము దిగువ విషయములను విచారించుటకు నియమింపబడెను —

అధికార విభాగమువలన ప్రజాశాంతి రక్షణయందు యేదేని ప్రత్యేకలోపము ఉద్భవించెనా? ఉన్నచో వానిని సంస్కరించుటకు అవలంబింపదగిన విధానములెవ్వి? ఇంతియగాక అవ్వలుతాలూకాదారులుగల ప్రస్తుత ఫౌజ్దారి యధికారి హైసియ్యతుకు సరియైనదియున్నదా? లేదా? అధికారవిభాగము లసరియైన పద్ధతులపై నడిపించుటకు ప్రస్తుత హస్తంగుల కాకున్న లోపము లను రూపుమాపుటకు యవలంబింపదగిన విధానములెవ్వి?

౨ ఆక్షేపకారము సంఘమువారు ప్రశ్నపత్రమును జిల్లా అధికారులనుండి యుత్తరములను గైకొని వానిపై బాగుగా విచారణసల్పినపిదప ప్రభుత్వసభవారికి తమయభిప్రాయమును తెలిపిరి వీరు ప్రస్తుత అదాలతు విధానమునందెట్టి లోపములు లేవనియు, రెండు విషయములందు మాత్రము సంస్కరణ గావింపవలసిన యావశ్యకత గలదనియు అదాలతు అధికారులకు ఇంతెజాము అధికారములుండుట సరిగాదనియు, ఒకేవిధమగు యధికారములు వేర్వేరు యిద్దరు యధికారులకు సంప్రాప్తించి యుండినప్పుడు వీరియందు కార్యవిభాగము పరస్పరవిభేదము ఉద్భవించిన సంబంధము అసంతోషప్రదము గాకుండునట్లు యోజించవలయుననియు, ఈ ప్రకారము మాలుఅధికారులకు నేరముల విచారణాధికారముల నొసంగుట బాగుండలేదనియు, ఇపుడు అదాలతు అధికారులకు చెందియున్నట్టియు, స్వరూపమునుబట్టి ఇంతెజాము యధికారులకు సంబంధించినట్టియు, అధికారముల వీరి కొసగవచ్చును

౩. పైన వివరింపబడిన విధానమునుబట్టి కమిటీవారు దిగువ సిఫారసులను చేసిరి —

(౧) సర్కారీ ఆలీ శాజీరాతు యొక్క యేఅధికారమును మాలుయధికారుల కొసగుట బాగుగా నుండలేదు

(౨) ఏశాసనమునందు కొన్ని యధికారములు ఇంతెజామి స్వరూపమువనియు, కొన్నియధికారములు నేరవిచారణ స్వరూపమునకు చెందియున్నవో వానియందు ఇంతెజామి స్వరూపాధికారములు మాలుఅధికారులకును, నేర విచారణాధికారములు పూర్వమువలెనే అదాలతు అధికారులకును చెందవలయును ఈప్రకారము కమిటీ దిగువ యభిప్రాయమును తెలియజెప్పెను —

(అ) అనధికార పశుశాసనము (ఖానూనె ఇజాలే రాహ్‌దుకోరి) యొక్క పూర్తి యధికారములు మాలు అధికారుల కొసగబడవలయును కాని యీశాసనముయొక్క ౨౦ దఫాకు సంబంధించిన యధికారము మాత్రము అదాలతు అధికారులకు చెందియుండును.

(ఇ) విషశాసనము (ఖానూనె సమియ్యాతు) యొక్క నిబంధనలనుగూర్చిన అనుమతిపత్రముల (లైసెన్సుల) నొసగు యధికారము మాలు అధికారులకు చెందవలయును.

(ఈ) రోహిలాలకు చెందిన నిబంధనావళి (దస్తూరుల్ అమల్ రవాహిల్) యొక్క సంపూర్ణాధికారములు మాలు యధికారులకు వశపరుపవలయును.

(ఉ) ఖానూనె ఆబ్కారీ జాగీరాయంపేషి) యందు యీ జాతులకు సంబంధించిన వ్యక్తుల రిజిస్ట్రీచేయుట సంపూర్ణాధికారము మాలుఅధికారులకు చెందియుండును ఈవ్యక్తుల నేరవిచారణచేయు నధికారము మాత్రము పూర్వమువలెనే అదాలతుశాఖకే యుండును

(ఊ) పెట్రోలుశాసనము (ఖానూనె పెట్రోలియం) ను యనుసరించి యొసగబడెడు అనుమతి పత్రముల (లైసెన్సుల) నొసగు యధికారము మాలు అధికారులకు కలిగియుండవలయును

(౩) ఫౌజ్దారిజాబ్తా ననుసరించి నేరములను రూపుమాపువిషయమున ప్రస్తుతము మాలు అధికారులకుగల యధికారములందు (౧౨౮) దఫా [భాఖాయిదా ఫౌజ్ద్వార జనసమూహమును చెల్లాచెదరుచేయుట] ను హెచ్చుచేయబడినది

[౪] ప్రజాశాంతి భద్రతల రక్షణాధికారములకు విశేషముగానుండు టావశ్యకము గాన మునిసిఫ్ అను [జిల్లా అవ్వలుతాలూకాదారు] గల ఫౌజ్దారి జాబితాధికారములు అదాలతు అధికారులకుకూడ నొసంగియుండుట బాగుగానుండును. కాని వీనియందు క్రిమినలు [కార్యవాయి] ఇంతెజామి స్వరూపమునకు చెందినదై ది కాన దిగువవిధముగా నవములలోనికి చెప్పుట మంచిదైయుండును —

[అ] విరోధకశర్తుల [ఇన్సిదాదు కార్యవాయి] పౌజ్దారినాజముల తరగతుల దిగువవిధముగా యేర్పాటుచేయవలయును యీ నాజముయొక్క నిర్ణయమును యాతని యాధీనతనుండిన నాజం ౧౨౭ దఫా జాబ్తా ఫౌజ్దారిలోని ప్రథమతరగతి నాజంగా భావింపబడును.

[౧] మాండలాధికారి [అవ్వలు తాలూకాదారు]

[౨] జిల్లా నాజంపౌజ్దారి

[౩] డివిజన్ అప్పరుమాలు

[౪] నాజంపోస్టు జిల్లా

[౫] తహసీల్దారు [ప్రత్యేకముగా విరోధకార్యముల నొసంగిన యాతడు]

[ఆ] జిల్లాపోలీసు శాఖాధ్యక్షులు కష్టివ్వారకు ది ఆఫీసరులకు సాధ్యమైనంతవరకు యీవిధమగు చర్య [కార్యవాయి] అందు అదాలతు ఆఫీసరులకు మాలుగా మాలు సహాయ మపేక్షించుటకు అనుమతి నొసగవలయును

[ఇ] నగరయేర్పాట్లకు సంబంధించినట్టి యేదేని ఖాస్తు అదాలతు లేక మాలుయొక్క యేఆఫీసరు పై వచ్చెడినో చర్య [కార్యవాయి] జారంభించుటకు ముందు యీనాజం పౌజ్దారి, ఆచర్యయుక్తపూర్వమే నాజంపు గలదాయని ప్రాతపూర్వకముగా తెలిసికొని కలెక్టరు ఉత్తరమువచ్చినచో యీదరఖాస్తుపై నెట్టిచర్యయు జరుగకనే యీరొసగవలయును ఏలయన రెండు కార్యాలయములందు యొకేవిషయమగు చర్యజరిగి క్లిష్టములు గలుగకుండవలయును

[ఈ] తహసీల్దారులకు జాబితాఫౌజ్దారియొక్క ౩ కారణమైన యొసగుట యుక్తముగాదు, కాని ప్రత్యేకముగానందు — ఎచట అదాలతు, మాలు, కార్యాలయములు వేర్వేరుస్థలములందుగలవో — [అవగా మక్తల్, పూరు ప్రదేశములబోలు) వారికి ఫౌజ్దారిచర్యలు జరుగును కొన్ని ఫౌజ్దారి యధికారములు యీయబడవచ్చు

[ఉ] ఉద్యోగగౌరవమునుబట్టి తాలూకాదారులు, అవ్వలు అప్పరులు నాజంపౌజ్దారి అధికారకీర్త్యా గావించిన ఈ యోజనల అప్పీలు [మురాఫాలు] అదాలతు సెషనుకు తహసీల్దారుల యీజిల్ల తీర్పుల మురాఫాలు నిజాముకు జిల్లాదారుదను గావింపబడవలయును. ఈవిధానము జిల్లానాజంలకు జాబితా పౌజ్దారి [౨౫౦] దఫా క్రిందకార్యాలయముల నిసల్లు తెప్పించుటకు యొసగు యధికారములు అవ్వలు తాలూకాదారులపై, డివిజను అప్పరులపై చెల్లును ౧౪౮ దఫా ౪౮ అనుబంధము ప్రకారము యధికారములు మాలుఅధికారుల కొసగుట అవ్వలు మాల్గుజారి ఖానూనుబట్టి వీరికి దఫెములావాము యు లుగలవు. రెండుశాసనముల ప్రకారము యొకేవిధముగ వివరింపబడిన యధికారములు యొకేఅధికారులకు తో స్పందము టయే విధము నదే యుక్తయుండెను. కావున పై యధికారములు అదాలతు అధికారులకే యుంచుట బాగైయున్నది జాబితా ౧౪౮ దఫా యందుమాత్రము ఆవశ్యక సంస్కరణ గావింపవలసియున్నది. ఏలయన తరచుగా చాలమంది ఫావలన అన్యాయలాభమును పొంద ప్రయత్నించుట విదితమగుచున్నది ఇందువలన ఒకవంక వానియభియోగ [మొకద్దమాల] పైభారముపడినచో రెండవవంక నిరాక్షేపితలన ఉన్నతన్యాయస్థానమునందు తవ కార్యభార మధికమగుచున్నది.

[ఊ] అదాలతుశాఖనుండి అపుడపుడు మాలుకు అధికారులకొసగబడిన యధికారములన వలనగలుగు యీదగలిసెదుచో వ్యయములలో గామిగిలిన మొత్తము అదాలతుశాఖకు చెందవలయును

[౬] విచారణసంఘముయొక్క పైతీర్మానములు ప్రభుత్వసభయొక్క ౧౩౪౨ ఫ. అమర్దాదు ౧౪ నాటి సమావేశమునందంగీకరింపబడెను! ఉన్నత న్యాయస్థానమునుండి ఫ అమర్దాదు ౧౪ నాటి సమావేశమునం దంగీకరింపబడినది ఉన్నత న్యాయస్థానమునుండి దాఖలైన అబ్జెక్షను (౨౭౩/౧౯౨) నంబరుగల కష్టిప్రకటింపబడెను

... కాగితములు, ... పరిశీలింప బడినను ... ఈ యధికారముల ప్రకారము ... కార్యకలాపముల నిర్వహించుటకు ... లోపము రాకుండునట్లు చేయుదురని విశ్వాసము గలదు. ... అధికారులకు ఆదాయ శాఖనుండి వసూలు పడినవియు, వసూలు పడవలసినవియు, యధికారముల వలన కలిగిన యాదాయమును — అనగా అనధికార పశువుల యొక్కయు, ... పశువుల ... ననుసరించి విధింపబడిన జుర్మానాలయొక్కయు ఆదాయము-వ్యయములుపోగా మిగిలిన మొత్తము ఆదాయశాఖకు చెందవలయును. పరిష్కరింపబడిన యధికారములపట్టీలు ఆదాయశాఖ యొక్క ప్రకారము జిల్లాతాలూకాల, డివిజన్ అవ్వలు కార్యాలయములనుండి ... కార్యాలయమునకు పంపబడుచుండును. అచటినుండి అధికారపశువులకు వ్యయపట్టీలు పిమ్మట పంపబడును. ఏలనన వీనినిబట్టి వ్యయముల నిర్ణయము గావింప వీలగును.

నవాబు లుత్ఫుద్దౌలాగారికి వేలూరి మహమ్మదీయుల ప్రార్థన

వేలూరు, వాణియంబాడీలలోని మహమ్మదీయుల తాయుకారము ఉదకమండలమందు దయచేసిన శ్రీనవాబుగారిని దర్శించినవారిని వేలూరువాని యంబాడీలోని మహమ్మదీయులకిటి గరుల శాలివిశేషముటకును సౌకర్యాల ... జూచుటకును దయ్చేసి అహ్వానించిరి. (ఈరెండు స్థలములందున్న మహమ్మదీయసాతకాలలకు మన ప్రభుత్వమువారు ఉదారముగా ద్రవ్యసహాయమొసర్చి యున్నారు; ఇచ్చుచున్నారు. ఇదియేవారికిని మనకునుగల సంబంధము ఈరెండు ప్రదేశములును మద్రాసు ప్రాంతములోనివి. (గో. ప. సం)

వాజసభలు

ఉమారే మజహబీశాఖ కచేరీనుండి ఈక్రింది ప్రకటనము వెలువడినది:—

నవాబ్ దహంపందుక సందర్భమున మక్కామసీదులో ఇషా (రాత్రి) నమాజు అయిన తరువాత ఈక్రిందివారు ప్రచారకులు వాజ (మతబోధ) చేసెదరు:—

౧-౨-౦ మౌల్వీ అబ్దుమలక్‌సాహెబ్ సర్కారి మతప్రచారకులు

౩-౪-౫ ,, అంబుసహమా ,,

౬-౭-౮ ,, మహమ్మామసిద్దిఖసాహెబ్ ,,

౯-౧౦-౧౧ ,, సజ్జాదలిసాహెబ్ ,,

(౨) ౧౨ తారీఖునాడు తెప్పటికలశే ఉదయము ౧౦ నుండి ౧౨ గం. వరకు నవీఖానాకద్ద విఖ్యాతమౌల్వీసాహెబ్ మతబోధచేసెదరు.

బాలికల ఉన్నతపాఠశాల విరాళములు

శ్రీ. శ్రీ. సంఘము సీతారామయ్యగారి రెండవ అల్లుండగు శ్రీయుత దూర్వాసులుగారు తమకుగల స్త్రీవిద్యాభిమానముచే, తమవివాహ సందర్భమున రు ౨౫ లవిరాళము దయచేసి ఈపాఠశాల విషయమున ఆదరము జూపిరి. వీరికతి మహేయగు శ్రీమతి విమలాదేవి గారు ఈపాఠశాలయందే విద్యాభ్యాసముచేసి మెట్రిక్యులేషను తరగతిని ముగించియుండిరి. ఈవిరాళమును కృతజ్ఞతతో నందుకొనుచున్నాము.

మా. హనుమంతరావు
కార్యదర్శి
బా. ఉ. పా. కమిటీ

స్పోర్ట్సు క్రీడలు

హైదరాబాదు అథటిక సంఘమువారు ఈవిధముగా తెలుపుచున్నారు:—

హ్యాండ్ పుట్ బాల్ టూర్న మెంటు ప్రైవేటిమ్కూలు కొరకు ౨౩ జూలైనుండియు హైస్కూలు కాలేజీలకొరకు ౨౦ ఆగస్టునుండియు, మిడిలుస్కూలు ఏటందు చిక ౨౦ ఆగస్టునుండియు ఆరంభమగును.

సిటీకాలేజీ

విద్యార్థులను ఎఫ్. ఏ.క్లాసు మొదటితరగతిలో చేర్చుకొనుపని ౧౬ అమర్దాదునాడు ఆరంభమై ౨౩ అమర్దాదునాడు సమాప్తమగును.

రామస్వామిశాస్త్రి నిర్యాణము

కంటోన్మెంటు పాఠశాలల ... పరీక్షాధికారియగు వీరు ఇటీవల చనిపోయినందున నారిగౌరవార్థము వారికి సంబంధించిన పాఠశాలలు ఒక దినము మూయబడినవి.

కుటుంబపోషణము

శ్రీ. శ్రీ. మామినహాలనేక్‌గారి కుటుంబపోషణమునకై ఈక్రింది విధముగా వతీఫాలు (నెలనెలకు) ఇచ్చునట్లు మన ప్రభువుగారు అంగీకరించిరి:—

ఇద్దరు భార్యలకు ఒక్కొక్కరికి	రు.	౫౦-౧౦౦
,, కుమారునకు	,,	,, ౩౦-౪౦
,, మనుమరాండ్రకు	,,	,, ౧౫-౩౦
,, బిడ్డకూతుండ్రకు	,,	,, ౧౫-౩౦
,, బిడ్డలకు	,,	,, ౨౫-౫౦
మొత్తము		౨౩౦

అనుపిల్లలకు పెండ్లికాగానే వతీఫాలాగిపోవును.

మిలాదున్నబీసభకు సగముదినము సెలవు

ఈదినము పైగంబరుగారి సువర్ణజూసభ జరుగును గనుక సర్కారి కచ్చేరీలన్నిటికిని సగముదినము సెలవియ్య బడినదని మహామేధావంతులగు ప్రధానమంత్రిగారి ఆజ్ఞయైనది!

[బి] వార్డుఅభ్యర్థిత్వము బలుకొనుట

(బి) వార్డు (దీనిలో నే రసిడెన్సిబజారు అనబడు ప్రాంతముచేరి యున్నది) కు పురపాలక సంఘముయొక్క సభ్యత్వమునకై అభ్యర్థిగానుండిన మహమ్మదు అబ్దుల్ రజాకుగారు తమ అభ్యర్థిత్వమును అబ్దుల్ వాహదుసాహెబ్‌గారి కొరకై వదలుకొనిరట!

అఖరీ (తుది) బుధవారము

గత బుధవారము మహమ్మదీయులకు పండుగదినము. ఆదినమునతమ్మత స్థాపకులగుమహమ్మదుపైగంబరుగారికి ఆరోగ్యము కలిగినందున వారు బయటికివచ్చి అటునిటు తిరిగిరట! ఆదినమును మహమ్మదీయులు పండుగదినముగాభావింతురు. కనుక మన ప్రభుత్వమువారు ఆదినము సెలవుగా నిర్ణయించిరి. ఆనాడు నగరములో చాలమంది. పల్లెకబయళ్లలోను, తోటలలోను విశేషముగా తిరిగి ఆనందించిరి!

నాలుగేండ్లశిశువు మోటారుకింద పడిచచ్చుట

రామస్వామియను డ్రైవరు మోటారును రాణిగంజు (సికింద్రాబాదు) నుండి పోవుచుండగా నాలుగేండ్ల పిల్లవాడు అడ్డము వచ్చెను. దెబ్బతాకిన బాలుని ఆసుపత్రికి తీసికొనిపోయిరి. కానిపిల్లవాడు మరణించెను. పోలీసువారు విచారణచేసిరి. ,,అకస్మాత్ప్రమాదము'' అని నిర్ధారణయ్యెను!

రాజా ధనరాజగీర్జీ ఘ: వ. మైసూరు మహారాజాగారి ఆహ్వానము

౨౧ జూలైనాడు ఘనతవహించిన మైసూరు మహారాజాగారి జన్మదినము. ఆనాటి యుత్సవమునకు మన నగరములోని కోటీశ్వరుడగు రాజా ధనరాజగీర్జీగారు ఆహ్వానింపబడగా వారు అంగీకారము తెలిపిరనియు పూనానుండి వారు మైసూరు వెళ్లెదరనియు తెలియుచున్నది.

సికింద్రాబాదు జింఖానా గుఱ్ఱపు పరుగులు

౨౮—౩౦ జూలై తారీఖులలో ఈ పందెములు జరుగును. హైదరాబాదు సికింద్రాబాదులలోని నీలిలు గుఱ్ఱములు సైన్యపు గుఱ్ఱములు ఈపరుగులలో చేరగలవు.

మాన్సూను గుఱ్ఱపు పరుగులు

సికింద్రాబాదులోని ఈపరుగులు ౧౪, ౧౬, ౧౯; ౨౧ జూలై తారీఖులలో జరుగగలవు. వీనిలో బొంబాయి, మద్రాసు, బెంగుళూరు గుఱ్ఱములును, హైదరాబాదు సికింద్రాబాదు గుఱ్ఱములును పరుగెత్తగలవు. గుఱ్ఱపుసవారిచేయుటకై ప్రసిద్ధులగు యూరపియను జాకీలు రానున్నవారట!

పోలీసు శాఖవారి రిపోర్టు

జిల్లా పోలీసు సదరు వాజముగారగు అరంస్ట్రాంగుగారు ఒకరిపోర్టు ప్రకటించినారు. దానిలో జనులకును పోలీసువారికినిగల సంబంధము ,,తృప్తికరము''గా నున్నదని వ్రాసినారు. ఈరిపోర్టుపైన స్థానికపత్రికలు విమర్శనలు వ్రాయుచున్నవి.

పురపాలక సంఘము

సంఘముయొక్క రాబోవు సమావేశము ౧౫ అమర్దాదు బుధవారమునాడు ఉదయము ౧౧గంటలకు సంఘకార్యాలయములో జరుగును. కార్యక్రమపట్టికలో ౨౩విషయములున్నవి. వీనిలో ముఖ్యమైనవి వరంగల్లులో యుండ్లుకొలుట, యంగుమెన్సు ఇంప్రూమెంటు సొసైటీకి అలవెన్సు, మున్సిపల్ ... చెత్తలబుట్టలను, పట్టణములో టోలుచున్న పెట్టుట, పౌనుహాలు (పురమందిరము) పైన పురపాలక సంఘముని కధికారముండవలయుననుట, మొదలగునవి.

గతసమావేశము ౭ అమర్దాదునాడు ఉదయము ౧౧గంటలకు సమావేశమయ్యెను! దీనిలో ప్రశ్నోత్తరములును, ముందు జరుగవలసిన ఎన్నికలనియమములు చర్చింపబడెను. రాజా విశ్వేశ్వరనాథు బహద్దరుగారు వోటువేయుట ఎవరికియిచ్చెనో తెలియకుండ రహస్యముగా ఉండుపద్ధతి బాగుండదనిరి. కాని రామచంద్ర నాయకు బారిష్టరుగారు, వామన నాయకుగారు, పైవారిసూచనకు వ్యతిరేకముగామాట్లాడి రహస్యముగా ఉంచియే తీరవలెనని చెప్పిరి. మౌల్వీ అబ్దుల్ ముఖ్తదరు ఖాజాసాహెబ్ నాయకుగారి అవిరోధముగా వాదించిరి. బారిష్టరు నాయకుగారు తమవాదమును నిలుపుకొనిరి. ఈవిషయము ఇదివరకే మునిసిపలు సభలో తీర్మానింపబడినది కనుక మరలవిచారణకు రాదని ఐదికాదని చెప్పి ముగింపబడెను.

(ఎనిమిదవపేజీ చూడుడు)

గోలకొండ పత్రిక

[illegible]

సోమవారము

వీథులలో బిచ్చమెత్తుట

పాశ్చాత్య దేశములలో నిప్పుడు భిక్షుకులు సాధారణముగా నీచముగా చూడబడుచున్నారు. వీథులలో బిచ్చమెత్తువారిని శిక్షించుటకు శాసనములుకూడ చేయబడియున్నవి. వికలాంగులకు ప్రభుత్వమువారు ప్రత్యేకస్థలములలో అన్నవస్త్రాది సౌకర్యముల నేర్పరచి వారిని పోషింపవలసినదేగాని ఎవరినిగాని వీథులలో బిచ్చమెత్తనీయరాదని ఆ దేశీయుల అభిప్రాయము. మనదేశమునకు పాశ్చాత్యనాగరికతా సంపర్కమువలన సంక్రమించిన అభిప్రాయములలో నిదియు నొకటైయున్నది.

ఇప్పుడు సికింద్రాబాదు కంటోన్మెంటుఅధికారులు ఆపట్టణ వీథులలో బిచ్చమెత్తువారిని నిరుత్సాహపరచు నుద్దేశ్యముతో ఒకశాసనమును చేసిఅమలుపరచియున్నారు. అప్పుడే కాయపుష్టిగల్గి ఇతరవిధములజీవనోపాధి సంపాదించుకొనుటకర్హులయ్యు బిచ్చమెత్తుకొనుచుండువారిని చాలానుచేసి శిక్షపాలుచేయుటయు జరుగుచున్నది.

వీథులలో బిచ్చమెత్తుటను మాన్పించుట—ముఖ్యముగా పెద్దపెద్దనగరములలో—అవసరమైనదే. కష్టముచేసి సంపాదించుకొన గలుగువారుబిచ్చమెత్తుట నీచమైనది. వికలాంగులను, అన్యథా పనిచేయుటకు తగనివారిని బిచ్చమెత్తుకొన నిచ్చుటవలన అభిక్షుకులకును, నగరవాసులకును కూడ నష్టకరమే. వీథులలోతిరుగుచు బిచ్చమెత్తుకొనువారివద్ద సాధారణముగా అంటువ్యాధులుండును. వారుయింటింటికిపోవుచు తిరుగుచుండుటచే వారివ్యాధులు యితరులకు సంక్రమించుటకు అవకాశమేర్పడును. వికలాంగులు జనసమ్మర్దమున్న, రాకపోకల సమ్మర్దమున్నగల వీథులలోతిరుగుటవలన వారు సైకిళ్లప్రమాదమునకో మోటారులప్రమాదమునకో గురియగుటకు అవకాశములు ఎక్కువగును.

ఈకారణములచే వికలాంగులకు ప్రతిపట్టణములోను ప్రత్యేకసౌకర్యము లేర్పరుపబడవలసినదేకాని వారినివీథులలోబిచ్చమెత్తనీయరాదు. అయితే ముఖ్యముగా గమనింపదగినదేమనగా అన్నవస్త్రములకు సౌకర్యముల నేర్పరచినపిమ్మట మొండిపట్టుతో భిక్షమెత్తుకొనువారిని శిక్షించుటకు శాసనము చేయుట లాభకరము. అట్లుగాక ఇతర విధముల సౌకర్యముల నేర్పరచక భిక్షమెత్తువారినందరిని చాలానుచేసి జుర్మానాలు విధించుచున్నచో నిజముగా గత్యంతరము లేక భిక్షమెత్తుచుండువారు శాసనోల్లంఘనము చేయవలసినవారగుదురు. ఇది కోరదగినదికాదు. ఈసందర్భమున సికింద్రాబాదువారు అవలంబించుచున్న విధానము బాగుగనేయున్నది. వారు ఒకవైపు శాసనమును అమలుపరచుచు ఇంకొకవైపు శరణాలయములను ఏర్పరచి అక్కడకుంటి గ్రుడ్డివారలు మొదలగు వికలాంగులకు అన్నవస్త్రాదుల నిచ్చుఏర్పాటులను చేయుటకుయత్నించుచున్నారు. అప్పుడే భవననిర్మాణము మొదలగువాటికి నిధానములుకూడ లభించుచున్నట్లు తెలియుచున్నది.

మన హైదరాబాదు నగరములోను ఇటువంటి అవసరముకలదు. ఈవిషయమున పురపాలక సంఘమువారు త్వరలో చర్యగైకొనదగియున్నారు

దేశములో భిక్షావృత్తికి నిరుత్సాహము కలుగవలయునన్న దేశీయులలో విద్యావంతులందరికి గౌరవముగా కష్టముచేసి అన్నవస్త్రములకు తృప్తికరముగా చాలునంత సంపాదించుకొనుటకు అవకాశములుండవలయును. ప్రస్తుత పరిస్థితులలో మనదేశములో ఎన్నియో అవసరములకొఱకు మనము ఇతరదేశములపై నాధారపడుచుండుటచేతను దేశీయుల అవసరములను తీర్చుటకు వస్తువుల నుత్పత్తిచేయు నిధి, ఈదేశమందు లభ్యము గాకపోవుటచేతను పలువురు నిరుద్యోగులగుచున్నారు. కాబట్టి ప్రభుత్వమువారు ఆ కొఱతను ఎంత శీఘ్రకాలములో తీర్చిన అంత మంచిది

(ఏడవపేజీ తరువాయి)

సికింద్రాబాదులో భిక్షుకులకు శిక్ష

భిక్షావృత్తి నిరోధ యత్నము

భిక్షావృత్తి నిరసనసంఘమువారి యుపసంఘసభ ౧౦ ఆగష్టునాడు కర్నలు సౌండర్సు [కంటోన్మెంటు అధ్యక్షుడు] గారి యధ్యక్షతతో జరిగినది. దోస్తు మహమ్మదు అలాదీను గారు, వి. కే. వీరస్వామి ఎం. బి. ఇ. గారు కూడ వచ్చియుండిరి. భిక్షుకులవలన నగరవాసులకు కలుగుచున్న శ్రమను వివరించి, అధ్యక్షుడు దీనిని నిర్మూలించుటకు వలయు వివిధ ఉపాయములను సూచించి ఘూంసీమండీలో వికలాంగు లుండుటకుగాను చేయబడిన ఏర్పాటులను చూచుటకు సభాసదులను కోరిరి. వీరాస్వామిగారు తెలుగు, అరవము, ఇంగ్లీషులలో లఘుపుస్తకములను ప్రకటించుట, వై. యం. సి. ఏ. లో ఈవిషయమునుగురించి ఉపన్యాసము లిచ్చుట, ఈవిధముగా ప్రజలలో ప్రచారము చేయుట ఆవశ్యకమని సూచించిరి. కొందరు తెలుగులోను అరవములోను లఘుపుస్తకముల వ్రాసెదమని వాగ్దానము చేసిరి: వికలాంగులకొరకు ఇండ్లకుపోయి చందాలు ప్రోగుచేయవలసినదని సంయుక్త కార్యదర్శి సభాసదులను ప్రార్థించెను.

పోలీసు డిస్ట్రిక్టు సూపరింటెండెంటు సికింద్రాబాదునగరములో చాటాచేసెను. కంటోన్మెంటు ఖానూన్ నిషేధ్ ఆ శాఖ ౧౯౩౪ ప్రకారము బిచ్చమెత్తగూడదని ప్రకటింపబడినది. ౧౦ ఆగష్టునుండి ఈ శాసనము అమలులోనికి వచ్చినది.

సికింద్రాబాదులో ప్రయోగింపబడిన క్రొత్తఖానూను ప్రకారము పోలీసువారు శరీరపుష్టిగల బిచ్చపువారిని తెల్లిపావన్ని అజ్ఞాపించి పంపివేయుచున్నారు. పోలీసు ఠాణావద్ద బిచ్చగాండ్రు గుంపులు గుంపులుగా కానవచ్చుచున్నారు. బిచ్చము మానని వారిని చాలానుచేసి శిక్షించుట జరుగుచున్నది.

ఇటీవల ఇప్పటికి ౧౧ మందిని ఈ క్రొత్తఖానూను ప్రకారము పట్టుకొనిరి. వీరిలో ఒక ముసలమ్మకూడ కలదు. మిగిలినవారు ఫకీర్లు. [illegible]ని విడిచిరి. తక్కినవారికి జుర్మానా తలకు రు౩లు.

భిక్షార్థులగువారి సహాయముకై సికింద్రాబాదులో శోకసంఘ మేర్పడినది: దీనికి కార్యదర్శి దోస్తు మహమ్మదు అలాద్దీన్ పోకె కోశాధిపతియు వీరే!

ఖాన్ బహాదరు అహమదు అలావుద్దీన్ గారును, సేటు క్రిషన్ సుఖదేవుగారును ఈసంఘమునకు నెలకు రు ౫౦ చొప్పున సంవత్సరముల కిచ్చునట్లును, సేట్ పురుషోత్తమదాసు నరోత్తందాసుగారు నెలకు ౧౫౦ సేర్ల బియ్యము ఇచ్చునట్లును వాగ్దానమొనర్చిరి. వీరి సత్పాత్రదానము మెచ్చుకొనదగియున్నది

దారిబత్తెము సహాయము

సయ్యదు కాజిం అష్కెపానిగారికి దారిబత్తెముకుగాను శాఖ హోంమెంబరువారు రు ౭౫ లు యిచ్చుటకు అజ్ఞాపించినారు.

హైకోర్టు హుకుమము.

ప్రతి న్యాయస్థానమునందును ఫలాని న్యాయస్థానము అని జనులకు తెలియుటకై బోర్డుకావలె క్రిందికోర్టులకు హైకోర్టు హుకుము జారీచేసినారు:

కర్నూలుస్టేషనులో మహారాజా బహాదరు గారికి సత్కారము

బెంగుళూరునుంచి మహారాజా బహాద్దరుగారు వచ్చినప్పుడు కర్నూలుస్టేషనునందు కర్నూలు మహమ్మదీయ సుహృజ్జనసంఘమువారును అధికారులును చాలమంది నిజాము ప్రభువుగారి జెండాపహింపుగా వచ్చి మహారాజాగారికి పుష్పహారము వేయుటకై సెలవుపొందిరి. పిమ్మట ముఖ్యులగువారు శ్రీవారినిదర్శించి వారిని పుష్పమాలాలంకృతులజేసిరి. సాలూను (బండి)లో ప్రవేశముపొందినవారు సంఘకార్యదర్శి, సహాకార్యదర్శులు.

మదీనాలో నేత పరిశ్రమ

హైదరాబాదు సంఘము

ఈసంఘముయొక్క దఫ్తరము ఇదివరకు సయ్యదుఇబ్రాహీముసాహెబు ముస్సరము మోతెసదుగారి వద్ద నుండెననియు వారివద్దనుండి దినాస్థకి తిరిగివచ్చినదనియు, ఇకముందు హైదరాబాదువాసులుగాని జిల్లాలవారుగాని చందాపంపించగోరినచో నాకుపంపించి రసీదులను పొందవలసినదనియు, అల్హాజ్ [తీర్థయాత్రచేసివచ్చినవారగు] డాక్టరు ఖాజామొయినుద్దీన్ గారు తెలుపుచున్నారు:

మరియొక «అల్హాజు» గారిరాక

హాఫీజ్ షబీరహమదుసాహెబు «అల్హాజ్» గారు రబీఉస్సానీ [రబిలవ్వల్ నెలకు మారుపేరు]లో హైదరాబాదు దయచేసెదరట.

ప్లేగునుండి రక్షణోపన్యాసములు

ప్లేగుకార్యాలయమువారు ఈ క్రింది ప్రదేశములలో నిర్ణీతదినములందు సాయంత్రము 6గంటలకే [వర్ణ మాజికేని రొండెల] ఉపన్యాసములు యుక్తిదీపములద్వారా చేయించుచున్నారు.

కాకాకట్టి	సోమ.	13-9-43
దూదుబావులి	గురు.	16-9-43
షకర్ గంజు	శని.	18-9-43
షాహాషేరుగంజ	మం.	21-9-43
దారుష్షిఫా	గురు.	23-9-43
గోపటీవాడి	శని.	25-9-43
చంచలగూడెము	సోమ.	27-9-43
మొగలుప్పుర	గురు.	30-9-43
యాకుతుప్పుర	శని.	1-10-43
గౌలిపురము	మంగ.	4-10-43
లాలుదర్వాజా	గురు.	6-10-43

కోట్లాఅలీజా వీథిలో మతబోధ సభలు

రబ్బీఉస్సానీ నెల ౧౫ మొదలుకొని ౨౦ తారీఖువరకు ప్రతిరాత్రి ౯గంటలనుండి సెంట్రలు జైలు మతబోధకుడగు సయ్యదు హాషం అలీ షాహ్ సాహెబుఖాదిరీగారు మహమ్మదీయ మతబోధ చేసెదరు.

సమ్మతిలేదు, నిరాకరణయులేదు

సాంఘిక సమస్యా పరిష్కారమునుగూర్చి కాంగ్రెసు అభిప్రాయము.

బొంబాయిలో వర్కింగుకమిటీ తీర్మానము

కాంగ్రెసునాయకుల సంతృప్తి

జూను ౧౭ వ తేదినాటితో బొంబాయిలో పార్లమెంటరీ బోర్డుయొక్క సభ సర్వసంగళముగా ముగిసినది. బోర్డు సభ్యులందరు సంతృప్తిని చెల్పుదు సాంఘికసమస్యయొక్క ఆటంకము యెపుడు తొలగుటవలన కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుయొక్క పని ముందు సుగమమైనదని సభ్యులు సంతోషించుచున్నారు.

బోర్డువారు శాసనసభల ఎన్నికలకు తమతరపున అభ్యర్థులను నిర్ణయించుటకు ఒకవర్గము యేర్పరచినారు. దానికి మౌలానాగా రధ్యక్షులుగ నుందురు. డాక్టరు అన్సారి, డాక్టరు బి. సి. రాయ్, బూలాభాయ్ దేశాయ్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, ఆర్. శ్రీనివాస సింగు సత్యమూర్తి వీరలు సభ్యులు. వీరు ప్రతిరాష్ట్రమునుండి ముగ్గురిని సహాయార్థము సభ్యులనుగా చేర్చుకొనుటకు అధికారము గల్గియుందురు.

బోర్డువారు త్వరలో ఎన్నికలకుముందు ప్రచారమును ప్రారంభింపగలరు.

కాంగ్రెసు వర్కింగు కమిటీవారు బొంబాయిలోను ౧౭ వ తేది 3 గంటలసేపు ఆలోచించి కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశములో ఎన్నికల సందేశమునుగూర్చియు పార్లమెంటరీ బోర్డుయొక్క చట్టము నిబంధనలను గూర్చియు, అభ్యర్థుల ప్రమాణములను గూర్చియు చేయబడిన శిఫారసుల నన్నిటిని ఆమోదించిరి. మరికొన్ని విషయములనుగూర్చి ఆలోచించుటకై వర్కింగు కమిటీవారు మరల జూను ౧౮ నాడు సమావేశము కానున్నారు.

తెల్లపత్రమును గూర్చియు, సాంఘిక సమస్యా పరిష్కారమునుగూర్చియు కాంగ్రెసుయొక్క అభిప్రాయమును చెప్పు తీర్మానము వర్కింగు కమిటీచే ఆమోదింపబడినది—

"కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు వర్కింగు కమిటీని తెల్లపత్రములోని సూచనలనుగూర్చియు, సాంఘికసమస్యా పరిష్కారము గూర్చియు కాంగ్రెసుయొక్క అభిప్రాయము [పాలిసి] ను స్పష్టము చేయగోరినది. కాబట్టి వర్కింగుకమిటీ ఈ విషయములపై కాంగ్రెసుపాలిసీ క్రిందివిధముగా నుండునని ప్రకటింపబడుచున్నది:—

"తెల్లపత్రము; ఏవిధముననూచినను, భారతీయుల అభిప్రాయములను తెలుపుటలేదు. దానిని కొంచెమక్కువతక్కువగా భారత రాజకీయ పక్షములన్నియు దూషించినవని చెప్పవచ్చును. కాంగ్రెసువారు నిర్ణయించుకొన్న చరమలక్ష్యమును చేరుటకు అది ఆటంకము గాకపోయినను దానికిని దీనికినిహస్తమశకాంతరమున్నది. వయసుతీరిన అందరికిగాని లేక దాదాపు అంతమందికిగాని ఓటిచ్చు అర్హత యున్నపుడు ఎన్నికలచే ఏర్పరుచబడిన 'కాన్స్టిట్యుయెంటు అసెంబ్లీ' తయారుచేసిన రాజ్యాంగము ఒకటే తెల్లపత్రము స్థానమున తృప్తికలిగించు మరియొకవిధానము. కాన్స్టిట్యుయెంటు అసెంబ్లీని ఎన్నుకొనుటలో అవసరమగుచో తమకుమాత్రమే సంబంధించిన వోటరులచే తమ ప్రతినిధులను ఎన్నుకొనునట్లు చేయుటకు ముఖ్యములైన అల్పసంఖ్యాకుల తెగలకు అధికారము లుండవలెను.

"తెల్లపత్రము ఊడినతర్వాత సాంఘిక సమస్యా పరిష్కారము దానియంతట అదే ఊడును; అల్పసంఖ్యాకుల ప్రతినిధులను ఏవిధముగా ఎన్నుకొనుట అనుదానిని నిర్ణయించుటయు, వారి క్షేమమును [illegible]లను కాపాడుటకు ఏర్పాట్లు చేయుట [illegible]యెంటు అసెంబ్లీ చేయవలసిన పనులు [illegible]

"అయినను దేశములో వివిధకులములవారు సాంఘిక సమస్యా పరిష్కారమునుగూర్చి భిన్నాభిప్రాయములను గలిగియున్నారు. గావునదానినిగూర్చి కాంగ్రెసుయొక్క అభిప్రాయమును నిర్వచింపవలసియున్నది. కాంగ్రెసు తాను భారత జాతిలో చేరిన అన్నికులములకును ప్రతినిధినని వాదించుచున్నది. కాబట్టి అభిప్రాయభేదమునుండుటచే ఆభేద మున్నంతకాలము కాంగ్రెసు సాంఘికసమస్యా పరిష్కారమును ఆమోదింపను జాలదు త్రోసివేయను జాలదు.

"అయినప్పటికిని సాంఘిక సమస్యను గూర్చి కాంగ్రెసువారి అభిప్రాయమును మరల నిర్వచించుట అవసరము.

"భారతీయతకు విరుద్ధమైన దేదిగాని కలిసినట్టి పరిష్కారమును కాంగ్రెసు ఒప్పుకొనజాలదు. అయితే అన్నిపార్టీలకును సమ్మతమైనచో స్వచ్ఛమైన జాతీయత కోరుదానికంటె తక్కువైన పరిష్కారమునైనను కాంగ్రెసు ఒప్పుకొనుటకు మాట యిచ్చుచున్నది. ముందుచెప్పిన పార్టీలలో ఏఒక్కదానికి యిష్టములేకున్నను ఆయిష్టములేని పరిష్కారమును త్రోసివేయుటకు కూడ కాంగ్రెసు మాట యిచ్చుచున్నది.

"జాతీయప్రమాణమును బట్టిచూచినచో సాంఘిక సమస్యా పరిష్కారము ఎంతమాత్రము తృప్తికలుగజేయదు. అంతేగాక యితరవిధముల అనేకములగు ఆక్షేపణలకు అవకాశము గలదు.

అయినప్పటికిని సాంఘిక సమస్యా పరిష్కారముయొక్క దుష్ఫలితములను రాకుండ ఆపుటకు కులములవారికిని సమ్మతమగు ఒకపరిష్కారమును కుదుర్చుకొను ఉపాయములను ఆలోచించుట ఒక్కటియె మార్గముగాని— ముఖ్యముగా యింటివిషయమగు దీనినిగూర్చి బ్రిటిషు ప్రభుత్వమునకుగాని మరియే బయటి అధికారికిగాని అప్పీలుచేయుట మార్గము కాదు"

పార్లమెంటరీ బోర్డు సమావేశము

జూను ౧౭ వ తేది మధ్యాహ్నము [illegible] విడిదియందు [illegible] కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారు సమావేశమైరి. మూడుగంటలసేపు చర్చ జరిగిన తర్వాత మహాత్ముడు శ్రీలసభలో ఉపన్యసింప బోవుటచే సభ మరునాడు ఉదయము ౯ గంటలకు వాయిదా పడెను. చిత్తుతీర్మానములు కమిటీవారు చిత్తులను కొన్ని సవరణలతో బోర్డువారు అంగీకరించ వలసియున్నది.

జూను ౧౮ వ తేదినాడు బోర్డుసభలో ఒక అరగంటసేపు తప్ప మిక్కిన కాలమంతయు మహాత్ముడుండెను. మౌలానా పండితులు అధ్యక్షత వహించెను. సాంఘికసమస్యను బోర్డుయొక్క సందేశములో చేర్చవలెనా కూడదా యను ప్రశ్నపై చాలాకాలము చర్చజరిగెను. పలువురు సర్వసమ్మతమగు నొక పరిష్కారము కుదురునంతవరకు చర్చించవలెనని వాదించిరి. పరిష్కారము కుదురలేదు. తర్వాతసందేశములో పదములను గూర్చి చర్చ జరిగెను. తీర్మానము లేకయే రాత్రి ౧౧ గంటలకు తిరిగిచర్చను మరునాడు ఉదయము ౮ గంటలకు జరుపనిశ్చయింప బడెను. ౧౯ వ తేది సమావేశములో బోర్డువారు వర్కింగు కమిటీకిచేయు శిఫారసులన్నియు చర్చింపబడెను. బోర్డుసందేశచర్చయు, అభ్యర్థులను పేర్కొను కమిటీయొక్క నియామకమున్ను ౧౭ వ తేదినాడు చర్చింపబడెను. మరల సాంఘికసమస్య అందరికిని పెద్దఆటంకమైనట్లున్నది. హిందువులు ప్రభుత్వమువారి సాంఘికసమస్యా పరిష్కారమును పూర్తిగా నిరసించుమాటను బోర్డుయొక్క సందేశములో చేర్చవలెననుచుండ జాతీయ ముసల్మానులు సాంఘికసమస్యా పరిష్కారమును గూర్చి పేర్కొనరాదనిరి. కాబట్టి గాంధిగారు తుదకు ఈ రెండు అభిప్రాయములను సమన్వయించి మధ్యమార్గములో నొకపరిష్కారమును చిత్తుప్రాసెదరనియు అది అందరికిని ఆమోదనీయముగానుండుననియు అనుకొనబడుచున్నది. ప్రస్తుతసమయము సాంఘికసమస్య విషయమైన చర్చకు తగినదికాదనియు, అయితే కాంగ్రెసువారు అల్పసంఖ్యాకుల విషయమున న్యాయమొసగదగినదేయని కాంగ్రెసువారి యభిప్రాయమనియు గాంధిగారి చిత్తుతీర్మానములో నుండవచ్చును. ఆచిత్తు తీర్మానముపైననే యిపుడు బోర్డువారి చర్చ జరుగుచున్నది.

కడపటివార్తలు

కాన్పూరు: జూను ౧౬

అక్బర్ సింగ్ అను పెద్దబందిపోటు నాయకుని అతనితోడివారిని అర్గురిని పోలీసులు ఎంతో పోరాడినతర్వాత పట్టుకొనగల్గిరి. ఆపోరాటములో ఒక బందిపోటుదొంగ మరణించెను.

—

జెనీవా: జూను ౧౬

జెనీవా అంతర్జాతీయ కార్మికసభలో డైరెక్టర్ల నివేదికను గూర్చినచర్చలో కడపటిరోజు 35 మంది ఉపన్యాసకులు పాల్గొనిరి. జమ్నాదాస్ మెహతాగారు ఇండియాలో కార్మికుల కష్టములు అంతకంతకు ఎక్కువగుచున్నవనిచెప్పిన మాట అంతయు అసత్యమని సర్ భూపేంద్రమిత్రగారు చెప్పిరట.

—

మదరాసులో జూను ౧౬ వ తేది రాత్రి జార్జిటౌనులో యలిఫెంటు గేటువద్ద రెండంతస్తుల మేడ యొకటి మంటలలోమాడిపోయెను. ఒకలక్ష రూపాయల నష్టమని తెలియుచున్నది. ఆప్రాంతపు పోలీసుఠాణాయొక్క ఇన్స్పెక్టరు మంటలు చుట్టురానుండ ఊయెలలోనుండు ఒకచంటిబిడ్డను వరాండలోకి జాగ్రతగా తెచ్చిరి. మూడు ఫైరు ఇంజనులు మంటతోపోరాడి యితరయిండ్లకు అవి వ్యాపించకుండ నాపెను.

—

దీవాన్ గారికి చాలదట !

పుదుచ్చేరిలోనున్న దీవాన్ మహారాజాగారు ఇండియా ప్రభుత్వమువారు మంజూరుచేసిన రూ 3,400 ల అలవెన్సు తమకు చాలదు అనుచు దానిని నిరాకరించినారట.

—

గాంధిమహాత్మునికి క్షౌరముచేసిన మంగలిస్త్రీ

"నేను క్షౌరము చేయించుకొనవలెను, మంగలివాడు కావలెను." అని గాంధిగారు చెప్పిరి. వెంటనే అన్నిపరికరములతోటి ఒకచిన్న వయస్సుగల పల్లెటూరిస్త్రీ లోపలికి పిలుచుకొని రాబడెను.

"ఓ! ఇదిచాల బాగున్నది! నీవేనా నాకు క్షౌరముచేయునది?" అని గాంధిగారు నవ్వుచు అడిగిరి.

ఆమె చిరునవ్వునవ్వి మరల ఏమియుమాటలాడక కత్తి పదునుపెట్ట ప్రారంభించెను. ఆమె మహాత్ముని గడ్డముగొరిగి తర్వాత తలగూడగొరిగెను. మహాత్మునికి తృప్తికరముగా నుండెను.

అట్లాను గొరుగుటలో గాంధిగారిదృష్టి ఆమె ధరించియున్న నగలపైబడెను. ఆమె దరిద్రురాలైనను లక్కగాజులతో బాటు వెండిమురుగులను బంగారు ముక్కుపుడకను ధరించియుండెను.

"ఎందుకీ పాడువస్తువులు? వాటివలన నీకు అందములేదు. అవివాస్తవములో వికారముగానున్నవి. వాటివల్ల మట్టికూడును." అని మహాత్ముడనెను.

పాపము! ఆమంగలిస్త్రీ విచారములోపడెను. "అయిన నేమిచేయుదును? ఈ శుభసమయమునకుగాను నేను ప్రత్యేకముగా వాటిని ఒకరివద్ద తెచ్చుకొంటిని. మంచిసొమ్ములు లేకుండ నేనుమీవద్దకు రాజాలనుకదా!" అని ఆమె సమాధానము చెప్పెను.

గాంధిమహాత్ముడు ఆమెతో కారణముల జూపుచు వాదించెను. ఆమె అంతయు వినెను. అయిననేమి' .. ..ఆమె చిఱునవ్వు నవ్వెను, అంతే

"నేనకిష్టముకాకున్నను అంగీకరించువానికి యిష్టముకాని అదే అభిప్రాయము."

ఆమె అక్కడనుండి లేచిపోయి, గాంధిగారి అనుచరులలో మరియొకరికి గొరిగెను. ఆమెకు వారందరును యిచ్చిన పైసలను యింటికిపోవుటకు ముందుగా ఆమె మహాత్ముని ఎదుట పెట్టిపోయెను.

— —

హైదరాబాదు బజారుధరలు.

[కొడారవులక్ష్మినరసయ్య ఉస్మాన్‌గంజ]

18—6—1934

		పల్లా 1 కి రు	అ
గోధుమలు:—కెలాల్య	మొ	12	8
బియ్యము:—దొడ్డువి	మొ	10	8
,, నానకరాంలు కొత్తవి	మొ	12	8
డిటో పాతవి		13	8
,, క్రిచిసాంబారులు కొత్తవి		12	8
డిటో పాతవి		15	0
,, రామసాగరాలు కొత్తవి	మొ	11	8
	వరకు	11	12
డిటో	మొ	12	4
	వరకు	0	0
కందులు	పెద్దవి	9	12
	చిన్నవి	10	8
కందిపప్పు పెద్ద	మొ	13	12
	వరకు	14	0
చిన్నవి	మొ	13	0
	వరకు	13	8
పచ్చపెసలు		9	0
పెసలపప్పు		13	8
	వరకు	14	0
నల్లపెసలు		6	0
మినుములు		8	4
	వరకు	8	0
మినపపప్పు		14	8
	వరకు	15	0
ఉలవలు		4	8
	వరకు	4	12
జొన్నలు		8	12
		9	4
శిరిసెనగలు		11	0
పప్పు		12	0
తవుడు		3	4
పత్తిగింజలు		6	0
అలచందలు		9	0
అనుములు		8	0
బటానాలు		8	0
బెల్లము	మొ	19	0
	వరకు	0	0
ఎఱ్ఱచక్కెర	మొ	19	8
	వరకు	20	0
వేరుసెనగగింజలు		8	12
పసుపు		14	0
మిరపకాయలు	మొ	60	0
చింతపండు	మొ	8	0
మెంతులునుంచివి 16 సేర్లకు		1	12
అల్లం 12 సేర్లకు		2	0
వేరుసెనగనూనె		2	2
నెయ్యి	మొ	46	0
	వరకు	47	0
తెల్లగడ్డలు	మొ	1	8
	వరకు	2	0
ఎఱ్ఱగడ్డలు పల్లా1కి	మొ	4	0
	వరకు	5	0
మద్రాసు చక్కెర	దొడ్డువి	13	8
సెనగలు	మొ	11	0
సెనగపప్పు	మొ	14	0

సర్వవిధముల ప్రభుత్వద్విముఖవిధానము నెదుర్కొనుట

సాంఘిక సమస్యకిది సమయముగాదు

పార్లమెంటరీ బోర్డుయొక్క ఎన్నికల సందేశవిషయములు

కమిటీల సమావేశాభిప్రాయములు

కాంగ్రెసుపార్లమెంటరీ బోర్డుసమావేశము

నిజమైనవివరములు తెలియుటలేదు

బొంబాయి నగరమిప్పుడు అఖిలభారత కాంగ్రెసు నాయకుల ఉత్సాహముతో కళకళలాడుచున్నది. పండితమాలవ్యాగారు జూలై ౧౭వ తేదీ వచ్చిరి. గాంధిమహాత్ముడు మహాసభ్యుల ప్రత్యేకసమావేశపు సత్కారమును స్వీకరించుచు జూలై ౧౮ వ తేదీన బొంబాయి చేరెను. ౧౮ వ తేదీనుండి భూలాభాయి దేశాయిమున్నగువారు, మరి మొదలగు కాంగ్రెసుపార్లమెంటరీ బోర్డుసభ్యులతో మాలవ్యాగారు బోర్డుసమావేశములో ప్రవేశపెట్టబోవు చిత్తుతీర్మానములనుగూర్చి చర్చించిరి. తర్వాత మాలవ్యాగారును భూలాభాయి దేశాయిగారును గాంధిగారితోటి క్రొత్తవారివిడిదియగు మహావిభవములో చిత్తుతీర్మానముల విషయమై సంభాషించిరి. ఇంతేగాక యితర నాయకులలోకూడ జరుగవలసిన చర్చవిషయమైయుండు సంభాషణలు జరిగెను. భూలాభాయి దేశాయిగారి బిడిదిలో పండిత మాలవ్యాగారి అధ్యక్షతను ప్రచారపుకమిటీ, ఆర్థిక కమిటీ, చిత్తుతీర్మానములను సూచనలను తయారుచేయు కమిటీ ఈమూడును సమావేశమై (అధికారికముగా కాదు) పార్లమెంటరీబోర్డులో చర్చింపదగిన విషయములను గూర్చి చర్చలు చేసిరి.

మొట్టమొదట ప్రచారపు కమిటీకూడెను. వారు ఈక్రింది విధానమును బయలుదేర్చిరట. మదరాసు, బొంబాయి, ఢిల్లీ, కలకత్తా ఈ నాలుగు చోట్లలో నాలుగు ప్రచారకేంద్రములు నేర్పరచవలయును. ఈనాలుగుచోట్లనుండియు తెల్లపత్రముయొక్క లోపములను వెల్లడిచేయునట్లును, కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుయొక్క ఉద్దేశ్య విధానములను వివరించునట్లును, కరపత్రములు పంచబడును. వ్యాసములు ప్రకటింపబడును. మరియు ఈ చెప్పిన విషయము లన్నిటిలోను ఉపన్యాసములనిచ్చుటకై వివిధకాంగ్రెసునాయకులు దేశమంతటను సంచారముచేయుదురు. బ్రాడ్‌కాస్టింగునుకూడ ఉపయోగించి త్వరలో ప్రచారము ఎక్కువమందిలో జరుగునట్లు చూడవలెననికూడ తలచిరి.

ఆర్థికకమిటీవారు చాలాసేపు చర్చచేసినపిమ్మట ఎన్నికలకొరకును, కాంగ్రెసు పార్లమెంటరీబోర్డుయొక్క యితరకార్యములకును ఖర్చులకై ద్రవ్యము నమకూర్చుటకు ఒకవిధానమును తాత్కాలికముగా నుపయోగించుటకొనిని ఏర్పరచినట్లున్నది.

చిత్తుతీర్మానముల కమిటీ భూలాభాయి దేశాయిగారు చేసిన చిత్తుతీర్మానములను గూర్చి చర్చించెను. ఏమిచర్చలు జరిగెనో రహస్యముగానున్నది. ఎట్లున్నను పార్లమెంటరీబోర్డువారి చర్చకు తెచ్చుటకుముందు చిత్తులుగాంధిగారికి చూపింపబడును. పార్లమెంటరీ బోర్డుయొక్క చట్టము నిబంధనలనుగూర్చిన చిత్తుతీర్మానమును, ఎన్నికలలో పార్లమెంటరీబోర్డువారి వాగ్దానములను తెలుపు సందేశమునుగూర్చిన చిత్తుతీర్మానమును చర్చింపబడినవి. రెండవదానిలో సాంఘికసమస్యనుగూర్చి మొదట పేర్కొనబడినట్లు వినికిడి. అన్నికులములవారికిని సమ్మతియగునట్లుండబడినది కుదురుట అవసరమని ఈ సందేశములోగలదు. సందేశములో మరికొన్నిముఖ్యవిషయములను పేర్కొనెదము. ప్రభుత్వమువారు రెండుపద్ధతులను అవలంబించుచున్నారు. బోర్డువారు ఆరెండుపద్ధతులతోను పోరాడుటకై తమ సర్వశక్తులను ధారబోయుదురు. గనుక జాతీయాభిమానముగలవారందరు అసెంబ్లీకిని, రాష్ట్రీయ శాసన సభలకును భారతీయులనే ఎన్నుకొనవలసినదనియు సందేశములో కోరబడుచున్నది. మరియు "కాన్‌స్టిట్యుయెంటు అసెంబ్లీ" (సర్వకులముల ప్రతినిధులుగల సభ) ని సమావేశపరచవలసిన అవసరమునొక్కిచెప్పుచుఆసందేశము భారతీయులుకోరు అంశములను సామాన్యరూపమున తెల్పుచున్నది. గాంధిగారు రెండవ గుండ్రబల్ల సభలో కాంగ్రెసుపక్షమున కోరినవే యిపుడును పేర్కొనబడినవని అనుకొనుచున్నారు. సందేశములో ముఖ్యములైనఈమూడేగాక మరికొన్ని స్వల్పాంశములునుగలవు. అయితే ఈచిత్తు తీర్మానములనన్నింటిని పార్లమెంటరీబోర్డువారు ఆమోదించినతర్వాత వర్కింగు కమిటీవారు ఆమోదించినసేగాని అవిప్రకటింపబడవుగావున వివరములలో నిజము ఈలోగా తెలియజాలదు.

చిత్తునిబంధనల ప్రకారము కాంగ్రెసుయొక్క ఆజ్ఞకు బద్ధుడగువాడే ఈక్రొత్త పార్టీలో సభ్యులుగానుండదగుదురు గావున సోషలిస్టు స్వరాజ్యపక్షమువారును మితవాదులును చేరుటకు వీలులేనట్లైనది.

మరల చిత్తుతీర్మానముల కమిటీ జూను ౧౫ వ తేదీ సమావేశమై చిత్తునిబంధనలనుగూర్చి ఆలోచించి ౧౬ వ తేదికి మరల సమావేశమును వాయిదావేసెను. ఎన్నికలలో పార్లమెంటరీబోర్డుపక్షమున అభ్యర్థులుగా నుండదలచినవారు కాంగ్రెసుమాటవినునట్లు కాంగ్రెసుకును శాసనసభా విషయములలో పార్లమెంటరీ బోర్డుమాట వినునట్లు పార్లమెంటరీ బోర్డునకును—ఇట్లు రెండువిధముల వాగ్దానములను ఇచ్చుటకు ఏర్పాటుచేయదలచినట్లు తెలియుచున్నది. సాంఘికసమస్యావిషయములో హిందువులును జాతీయమహమ్మదీయులును జాయింటు యలెక్టొరేట్లను వదలివేయుటకిష్టపడనందువలన సమాధానము కుదురుటలేదు అని ఊహింపబడుచున్నది.

కాంగ్రెసువారి నిర్మాణవిధానము

వర్ధాలోవర్కింగు కమిటీతీర్మానములు

విద్యార్థులకు హెచ్చరిక

బొంబాయికాంగ్రెసు అధ్యక్షతకై బాబురాజేంద్రప్రసాదుగారికి శిఫారసు

సుమారు రెండువ్వరి సంవత్సరకాలము కనబడకయుండినవరలనిప్పుడు ప్రభుత్వనిషేధము తొలగగా కాంగ్రెసువర్కింగు కమిటీ అధికారరీత్యా జూను ౧౨ వ తేదీనుండియును వార్ధాలో సమావేశమయ్యెను. రాజగోపాలాచారి, యం.యస్. ఆణే, వారిమణా, సరోజినీదేవి, సయ్యద్ మహమ్మద్, అబుల్ కలాంఆజాద్ వీరలచ్చిరి మాలవ్యాగారును సర్దార్ శార్దూలసింగ్ గారును రాలేదు. గాంధిగారు ౧౧ వ తేదీయాగ్ని ... తీర్మానములచిత్తులను వ్రాయుటకు కొలముగడిపెను.

[illegible]

కొందరతీర్మానములలో వర్కింగు కమిటీవారు రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీలను, జిల్లాలమొదలగు ఇతరకాంగ్రెసు కమిటీల సభ్యులను ఎన్నుకొను పనిని రాబోవు ఆగస్టులోగా పూర్తిచేయవలసినదని కోరుచున్నది. రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీలు ... [illegible] ... వర్కింగు కమిటీకి ... పంపవలెనని వర్కింగు కమిటీ కోరుచున్నది.

మరల వర్కింగు కమిటీ జూను ౧౩ వ తేదీ సమావేశమై మరికొన్ని తీర్మానములను చేసి కొంతపని కొనసాగించెను. తర్వాత సమావేశము బొంబాయిలో జూను ౧౫ వ తేదీ ప్రారంభమగునని జరుపదలచెను. తీర్మానములలో ముఖ్యములైనవి క్రిందవివరింపబడుచున్నవి.

కాంగ్రెసు సంఘముల పైనుండి నిషేధము తొలగింపబడినది గాన బాధ్యతగల కాంగ్రెసు ప్రచారకులు తమతమ ప్రాంతములలో కాంగ్రెసు కమిటీలను త్వరలో ఏర్పరచి కాంగ్రెసుప్రచారకులను నిర్మాణకార్యములో దించవలయును అని ఒక తీర్మానము కోరుచున్నది. కొన్ని నిర్మాణ కార్యములు ఉదహరించబడినవి. ఖద్దరువ్యాప్తి, అస్పృశ్యతానివారణ, వివిధకులములవారి మతైక్యము మత్తుపదార్థములను పూర్తిగా వర్జించుటవిషయములో ప్రచారము, జాతీయవిధానముపై విద్యావ్యాప్తి, లాభకరములగు చిన్నపరిశ్రమలను అభివృద్ధిచేయుట, ఆర్థిక, వైజ్ఞానిక, సాంఘిక, ఆరోగ్యవిషయములలో గ్రామజీవనములను బాగుచేయుట, గ్రామములలో పెద్దవారిలో లాభకరమైన జ్ఞానమును వ్యాప్తిజేయుట, పరిశ్రమలలో పనివాండ్రకు సంఘీభావము నొందించుట,—యీవిధముగా శాసనోల్లంఘనముచేయక కాంగ్రెసు ఉద్దేశ్యమునకును ప్రధానవిధానమునకును విరుద్ధముకాని యితరకార్యక్రమము కాంగ్రెసుకు యిష్టమైనది అంతేయు.

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఐక్యమైనదిగా పనిచేయుటకై అవసరమగు సహాయమునంతయు కాంగ్రెసుకమిటీలు చేయవలసినదని మరియొక తీర్మానము కోరుచున్నది.

విద్యార్థులు తమతీరికకాలములో ముఖ్యముగా సెలవురోజులలో కాంగ్రెసు నిర్మాణకార్యక్రమములో సాంఘిక, ఆర్థిక, విద్యాసంబంధములగు భాగములను చేబట్టి పనిచేయవలసినదని ఒకతీర్మానము కోరుచున్నది.

కాంగ్రెసునకు సభ్యులను చేర్చుకొను పత్రములతోను చందాదశీదులలోను మూలవాక్యములను విధులనుగూర్చిన కరాచి కాంగ్రెసు తీర్మానమున్న తర్వాత ౧౯౩౦ అగస్టు ౬ వ తేది అమలించియూ కాంగ్రెసుకమిటీ ఏర్పరచిన ఆర్థిక విధానమున్నయికమీదట ముద్రింపబడుచుండవలెనని యొక తీర్మానము గోరుచున్నది.

కడపటి తీర్మానము బొంబాయిలో జరుగబోవు కాంగ్రెసు సమావేశమునకు బాబు రాజేంద్రప్రసాదుగారు అధ్యక్షులుగానుండిన మంచిదని రాష్ట్రీయ కాంగ్రెసులకు సలహానిచ్చుచున్నది. ఇదివరకు పూరిలో జరుగవలసియుండు సమావేశమునకు బాబు రాజేంద్ర ప్రసాదుగారు ఏకగ్రీవముగా అధ్యక్షులుగా నెన్నుకొనబడియుండిరి. కాని ఆసమావేశము జరుగనందున సలహాచేయబడినది.

వర్కింగు కమిటీ సభ్యులందరు బొంబాయిపోవుచున్నారు.

౧౩ వ తేదీ వార్ధా మునిసిపాలిటీవారు గాంధిగారికిని యితరవర్కింగు కమిటీసభ్యులకును వినతిపత్రము సమర్పించిరి. వర్కింగు కమిటీసభ్యులు జవాబులిచ్చుటలో వార్ధానగరము దేశమునకై చేసినసేవ ప్రశంసింపబడెను.

ఆయుధ విసర్జనసభలో అనుకూల్యమేర్పడుట

జూను ౬ వ తేదివారు అయుధవిసర్జన మహాసభయొక్క బూర్డు ఆలోచనలు జరుపుటకు ఆలస్యముగా జూను ౯ వ తేదీకి సరల సభాసమావేశమును వాయిదా వేయుటకు నిశ్చయించిరి. అదేప్రకారము ఆకొంత జనరలు కమిషను సమావేశమై బాజీ తీర్మానమును ఆమోదించెను. రష్యా ప్రతినిధియగు లిట్వినాఫ్ గారికి సంపూర్ణతృప్తి కలిగెనందురు. కాని మొదట చెదరించిన ఫ్రెంచి ప్రతినిధియగు బార్తో ఇంగ్లీషు ప్రతినిధి, రష్యాప్రతినిధినిబోధ్దికాలము స్తోత్రముచేసిరి. ఈప్రకారముగా అనుకూలమైన సభ్యులందరు సంతోషించిరి. ఆనాడే కొన్ని సభ్యులందరు తమతమ యిండ్లకు ప్రయాణమైరి

ఐర్లండుకు జోస్యము

ఐర్లండులో సెకెటు తీసివేయుబడుటకై డివేలిరా గారు చేయు ప్రయత్నములను గూర్చి "బిటిష్ మ్యాగ్ అండ్ ఇన్ఫర్మేషన్ బ్యూరో" అనుపత్రిక ఈవిమర్శ హెచ్చరిక కష్టముతో సెకెటుకు గాక ఇతరసంస్థలకు కలుగును అని హెచ్చరించుచున్నది.

ఆసియాఖండ జాతులకు నిషేధము

దక్షిణాఫ్రికాలో అక్కడి అదిమ నివాసులుగాక భారతీయుల ఇతరులు ఆసియావాసులు కలరు. దక్షిణాఫ్రికాలో ప్రభుత్వము స్వాతంత్ర్యమిచ్చి చాలకాలము గడచెను. కానిడచ్ వారికిని అంగ్లేయులకును పూర్తిగా ఏకమత్యము కుదరకుండుటవలన కొంత కష్టముగా నుండెను. ఇప్పుడు ఏకీభవించినారు. అన్ని పార్టీలవారును చేరుటకు ఆమోదించినారు. ఈరెండుపార్టీల పన్నులలోనే అసియావారికి దక్షిణాఫ్రికాలోనికి రానీయకుండుటయే ముఖ్య సూత్రము — అనగా తెల్లవారు మాత్రమే అని అర్థము. అయితే పూర్వము ప్రవేశించినవారు ఇప్పటికి అక్కడ నివాసులైయున్న ఆసియావారి హక్కులకు భంగములేదట

హాంకాంగ్ బ్రిటిషు సంస్థకు సమ్మె

గనులలో పనిచేయు కూలివాండ్లు కొందరు సమ్మె చేసినారు. [illegible]

చిన్న దేశములు విప్లవమునకు ఒప్పుట

రష్యా కమ్యూనిజము అను ఒక విప్లవమును తెచ్చెనని చిరకాలమునుండి అది అన్ని యూరపీయ ప్రభుత్వములచే తలపేయబడుచుండెను. ఇట్టి ప్రాచీన మాత్రము ప్రతిష్ఠ ఆస్ట్రియా దేశమును తొలగించిన తర్వాత అమెరికాదేశమును తొలగించినది. ఇప్పుడు రుమేనియా, యుగోస్లేవియా, చెకోస్లావేకియా అను చిన్న చిన్న దేశములు గూడిన ముఖ్య సమితి తొలగించినది.

జపాను చైనాలు

షైనా ముఖ్యపట్టణమగు నాంకింగులో జపాను కౌన్సలు రాయబారియగు కురమాటో జూను ౧౩ వ తేదివాడు కనబడకపోగా వెంటనే జపానువారు యుద్ధనౌకలను నాంకింగుకు దూరమున నున్నవి నాంకింగులో ప్రవేశించిన నౌకాసేనాపతి. చైనా ప్రభుత్వాధికారులు కురమాటోను కనుగొన్నవారికి ౧౦౦౦ డాలర్లు బహుమతి నిచ్చెదరు. జపాను పత్రికలు అధికముగా బెదరించుచున్నవి. అయితే కురమాటో చైనాలో ఆత్మహత్యచేసికొనుటకు ప్రయత్నించిన స్థితిలో దొరకినట్లు జూను ౧౩ వ తేదినాటి రూటరువార్త తెల్పుచున్నది.

ఆస్ట్రియాలో విప్లవము

ఆస్ట్రియా దేశమునకు ముఖ్యపట్టణమగు వియన్నాలో జూను ౯ వ తేదీ మొదలు ఒక యుద్ధవాతావరణము నెలకొనియుండెను. నెందరు కొందరు విప్లవకారులు ప్రారంభించిరి. అది మొదలు అరాజ్యములో అనేకచోట్లలో బాంబులు ప్రేలుట మొదలగు విప్లవకృత్యములు జరుగుచున్నవి. దీనివల్ల జర్మనీయు మొదలగు ఇతర దేశములనుండి ఆస్ట్రియాకు విప్లవములు కలుగువని తలచి ఆరాజ్య ప్రభుత్వమువారు విప్లవ సంపర్కమున అరెస్టు చేయబడినవారికి తక్కువ విచారణతో యురితీయుటకు వీలుగునట్టి శాసనము చేసినారు. సైనికబలము ఎక్కువ చేయబడినది. ఈ విప్లవమును జర్మనీ నాజీలు ప్రేరేపించిరని అనుమానము కలదు.

స్పెయినులో సమ్మెవిప్లవము

స్పెయినులో పనివాండ్రసమ్మె మహాఘోరముగా జరుగుచున్నది ఆయుధములతో పోరాటము, రక్తపాతము జరుగుచున్నను సమ్మె చెదరుటలేదు. ౨౦౦ మంది రాజకీయ ఖైదీలు రెండుమూడు రోజులలో అరెస్టుచేయబడిరి.

బొలివియాకు పెరుగ్వేకును యుద్ధములను మందులను పంపరాదను నియమమునకు యిప్పటికి ౩౮ రాజ్యములు అంగీకరించినవి

అమెరికా సెనేటు (రెండవ శాసనసభ) రూజువెల్టుగారి కోరికపై ,,జెనీవా ఆయుధాల ఒడంబడిక ౧౯౨౫"ను ఆమోదించినది.

రోమునకు ప్రభువగు ఇమాముకున్ను ఇబిన్ సౌదుకున్ను రాజీపొసగినదానిలో సంధిపత్రముపై సంతకములు పెట్టిరి. ఈసంధిప్రకారము దక్షిణ అరేబియా సరిహద్దులలో మార్పుగలిగెను.

ఇద్దరు గొప్ప డిక్టేటరులకు ఒడంబడిక

జర్మనిలో ఇప్పుడు నిరంకుశప్రభుత్వమో సర్వాధికారిగానున్న హిట్లరున్ను ఇటలీలో అదేఅధికారము గల్గియున్న ముసోలినీకున్ను జూను ౧౪ వ తేదివారు ఇటలీలోనే వెనిసు పట్టణములో కలిసిరి. ఈ సమావేశము రోమను జనులకు ఇష్టములేదు. ముసోలినీకి మొదట యిష్టములేకున్నను తర్వాత ఎట్లో ఆమోదించినట్లు ఊహింపబడుచున్నది హిట్లరు ఆస్ట్రియా మీదుగా రావలెనని యుండెగా నేరుగా వచ్చినాడు. సరిహద్దుగా ఉండిన ఆస్ట్రియాలోని ఆ ప్రభుత్వము అంగీకరించినదాని ఇట్లు చెప్పుకుచున్నారు. అక్కడ ఇద్దరు ఒకే తలంపు కలిగిన వారు ౧౫ వ తేదీ సమావేశము ముగిసిన తర్వాత — [౧] ఆస్ట్రియా స్వాతంత్ర్యము సంగీకరించుట. [౨] జర్మనికి తక్కువ దేశములతో పాటు సమానములైన హక్కులు ఉండవలెను. [౩] ఇద్దరి వ్యాపారవిషయమున ఏకాభిప్రాయము, [౪] ఇద్దరు ఎప్పుడు కలియుచుండుట.

ఇద్దరు నియంతల సమావేశమునకు అపూర్వ ప్రాముఖ్యము సమకూర్చబడెను.

జెనీవా అంతర్జాతీయ కార్మికసభ

జెనీవాలో అంతర్జాతీయ కార్మికసభలో జూను ౭ వ తేది కస్తూరీభాయ్ లాల్భాయి (భారతీయుల యజమానులతరఫున) తూర్పుదేశములలో వారానికి ౪౦ గంటలమాత్రమే పనిచేయు పద్ధతి అమలు యోగ్యము కాదనిరి. భారత కార్మికులతరఫున ప్రతినిధిగా పోయిన జమ్నాదాస్ మెహతాగారు ప్రపంచములోనుండు పేదలు ఎక్కువ ఉన్నది కార్మికులలో ౪౦౦ లక్షలమంది యిండియాలోనున్నారనియు, మొదట యిండియాలో ౪౪ గంటలపని పద్ధతి అవసరమనియు చెప్పిరి.

అధికుల సభవారు ౪౦ గంటల వారము నిర్ణయించిరి.

తల్లి మరణదండనకు తెగించిన ధీరుడు

ఫ్రాన్సు కోలిబిన్ అనువతడు రష్యాలో కమ్యూనిస్టు అతనికి ౧౩ ఏండ్లు. వతనితల్లి మాస్కో దగ్గరనున్న ఒక సమష్టి పొలము (రష్యాలో పొలము వ్యక్తులది కాదు. సమష్టిగా సంఘమునకు సంబంధించినవి.) లో ధాన్యమును దొంగతనముగా తీసికొనిపోవుచుండెను. ఈసంగతి అతడు రష్యా ప్రభుత్వాధికారులకు తెలిపెను. రష్యాలో యిటువంటి దొంగతనమునకు శిక్ష మరణమే. సోవియటు అధికారులు పిల్లవాని ధైర్యమునకు మెచ్చి నగదు బహుమతుల నిచ్చిరట.

ఒకడే హరిజనుడు, పదుగురు బందిపోటుదొంగలను బెదరగొట్టుట

తిరునల్వేలిలో ఒక ఆదిద్రావిడుడు (హరిజనుడు) క్రొత్తగా పెండ్లియైన తన భార్యతోగూడ ఒక హరిజనుల సమీపములోనుండిన ఒక దేవాలయమునకు పూజకై వెన్నెలలో బోవుచుండెను. మార్గమధ్యమున ౩ నుండి ౧౦ దిపోటు దొంగలు అకాండి కడుసించి హరిజనునిపై బడిరి. ఆదొంగలలో నొకడు ఆ హరిజనుని భార్యను పట్టుకొనుచుండగా హరిజనుడు అతని చేతినుండి కట్టెతీసికొని ఆకట్టెతోనే అతనిని కొట్టెను. ఆదెబ్బతో వాడు మరణించినాడు. మరియొక దొంగ కత్తితో కొట్టబోగా హరిజనుడు అతనినిగూడ కర్రతోనే కొట్టిచంపెను. అంతటితో మిగిలిన దొంగలు భయపడి పారిపోయిరి

---

౧౫౦ పౌనుల వెలచేయు తలపెండ్రుక

౧౫౨౦—౧౫౯౦—౧౫౨౧ సంవత్సరముల లో వేసుక్రీస్తును సంబంధించిన నాటకములను వేయువారు. అనాటకములలో అంటన్ లాంగ్ అనునతడు చాలా బాగా నటించువాడు. అంటన్ లాంగు క్రీస్తువేషం వేయువాడు. ఆరోజులలో పలెబూరివారు దేశములు వచ్చి నాటకము చూచి వాస్తవముగా కథ జరుగుచున్నట్లే తలచువారు. అంతే సహజముగా నటించువాని వద్దనుండి ఒక అమెరికా స్త్రీ యొకరాలు ౧౫౦ పౌనులకును అతని తలవెంట్రుక నొకదానిని కొన్నదిట.

మాంత్రికులమని చెప్పి మోసముచేయుట

లాహోరులో ఒక కంసాలివాని భార్యకు జబ్బు చేసెను ఇద్దరు మహమ్మదీయులు జబ్బు నయముచేసెదమనిరి. వారు పతిలోకి కొంత తెలుపుతూ ఆమెకున్న అత్తయొత్తులో భాస్వరము ఉంచుటవలన మంటలేచెను. జబ్బు నయమగునని మంటలు పుట్టె అని మహమ్మదీయులు చెప్పిరి ... నమ్మిరి ... గారము ... ఒక మహమ్మదీయుడు ... [illegible]

...భూమిలో పాతిపెట్టిన బంగారమును ... ఏమియు దొరకలేదు. ... [illegible]

సంస్థానవార్తలు

కపుర్తలా ముసల్మానుల శాసనోల్లంఘనము

కపుర్తలలో ౧౪౪ వ సెక్షను అమలులోనే యున్నది. అయినను జూను ౧౧ వ తేది నాడు రాత్రి కపుర్తల ముసల్మానులు సభ యొకటి జరిపిరి. ఆసభలో ప్రజాశాంతికి భంగకరములగు ఉపన్యాసములు చేయబడెను. ఇవి చెండివాలి మసీదులో జరిగెను. హిందువులను సిక్కులను పూర్తిగా వెలివేయవలెననియు, వారితోటి సంబంధముగల ఏముసల్మానుని పైనైనను కఠినముగా చర్యగైకొనవలెననియు పలువురు ఉపన్యసించిరట.

ఫగ్వారలో శాంతిలేకపోగా ఒకహిందువు ఒక ముసల్మానుడు జూను ౧౨ వ తేది అరెస్టు చేయబడిరట. కపుర్తల సంస్థానముయొక్క స్టేటుకౌన్సిలు సభ్యులను ప్రధాన మంత్రిగారు ఫగ్వారాలో పరిస్థితులను సమక్షములో చూచుటకు పంపియుండిరికదా! వారు జూను ౧౧ వ తేదికి కపుర్తలకు తిరిగివచ్చి ఫగ్వారాలో పరిస్థితులను గూర్చి ఆలోచించుటకై సభచేసిరి. తీర్మానము లింకను తెలియుటలేదు. ప్రధాన మంత్రిగారు యిప్పుడు సిమ్లాలో నున్నారట. స్టేటుకౌన్సిలు సభ్యులు ఫగ్వారాలో పరిస్థితుల నెప్పటికప్పుడు వారికి తెలియజేయుచున్నారట.

ఇది యిట్లుండగా ఫగ్వారానుండి కపుర్తలకు ఒకతంతి రాగానే ౫౦ మంది సైనికులు జూను ౧౩ వ తేదికపుర్తలనుండి ఫగ్వారాకు పోవుటకై బయలుదేరిరట.

సుల్తానుపూరు కాల్పులనుగూర్చిన నివేది కప్రభీశిషుయిండియాలో మహమ్మదీయ నాయకులు కొందరు తమఅభిప్రాయములను తెల్పినారు. నివేదికనుచూడగా కాల్పులకు కారణభూతులని చెప్పబడినవారి మనస్సులలో ఏదో దురుద్దేశ్యముండియుండునని తోచుచున్నదని ఒకరుచెప్పిరి. మరియొకరు కాల్పులకు కారణభూతులైనవారిపై హత్యచేసిరను నేరముమోపి కోర్టుద్వారా శిక్షవిధించుటకు వీలు లేదాయని ఒకరు అడుగుచున్నారు.

అయితే కపుర్తలలో మహావీరదళ కార్యదర్శియగు ఠాకర్దాసున్ను, అమరజిత్ సేవాసమితియొక్క సంయుక్త కార్యదర్శి [జాయింటు సెక్రటరీ] యగు పూర్ణచందున్ను, సికువారాలో హిందూసభ కార్యదర్శియగు జ్ఞానచందున్ను ప్రస్తుతము ఫ్రాంసుదేశమునకు ముఖ్యపటణమగు పారిసులోనున్న కపుర్తల మహారాజుగారికి మేజరు కోఠావాలా లేనిచో సంస్థానములో శాంతియే యుండజాలదు [illegible] తీసివేయ రాదనియు, సు[illegible] బుద్ధితో చేయబడినదనియు తంతి సందేశమును పంపినారు.

కోఠావాలాగారిని తీసివేయుచో ఏర్పడు కాళీస్థానమున ఒకముసల్మానుని ఏర్పాటు చేయదలచియున్నట్లును అందుకై సంస్థానాధికారులు పంజాబు ప్రభుత్వము వారిని తమకొక ముసల్మాను పోలీసు అధికారిని యివ్వవలసినదని కోరినట్లును తెలియుచున్నది.

మైసూరుకు ట్రాఫికుబోర్డు

మైసూరులో మోటారులకును బస్సులకును సంబంధించిన నిబంధనలను ఏర్పరచుచుండుటకును మోటారులకును బస్సులకును లైసెన్సుల నిచ్చుచుండుటకును అధికారముగల ట్రాఫికుబోర్డు నేర్పరచుటకై మైసూరు సంస్థానాధికారులు ఒక చిత్తుచట్టము నేర్పరచినారు. ఆదిత్యవారలో శాసనసభలో ప్రవేశపెట్టబడును. ఈబోర్డులో వర్తకులు మోటారు యజమానులు బస్సులయొక్కయు ఉద్యోగులు వీరందరి తరపునను ప్రతినిధులుందురు. అధికారవర్గము తరపునగూడ కొందరు ప్రతినిధులుందురు.

భావనగరు సంస్థాన గ్రామస్థుల అప్పులు

౯౭ లక్షలనుండి ౨౦ లక్షలకు తగ్గుట

ప్రభుత్వమువారి చట్టముయొక్క జయము

భావనగరు సంస్థాన ప్రభుత్వమువారు ౪ సంవత్సరముల క్రిందట సంస్థానములలో గ్రామములలోని రైతులఅప్పులను పరిశీలించి ఆఅప్పులబాధను పోగొట్టుటకు కొన్ని మార్గములను సూచించుటకై ఒకకమిటీని నియమించిరి. ఆకమిటీవారుచేసిన సిఫారసుల ననుసరించి శాసనమొకటి చేయబడెను. ఆశాసనముప్రకారము ప్రభుత్వమువారు స్వయముగా షాహుకార్లవద్ద రైతులు పాలుపడియున్న మొత్తములను తీర్చుటకు విధానమొకటి ఏర్పరచబడెను. గ్రామ [illegible] ౧౯౦౦౦౦౦ లు మొదటను రూ ౯౭,౩౦,౦౦౦ లుగా యుండిన అప్పు యిప్పుడు రూ ౨౦,౪౯,౪౩౩ లకు తగ్గినది. ఇందుకు ప్రభాశంకర్ పట్టణిగారియొక్కయు దివాన్ బహదూర్ ప్రభుదాస్ త్రివేదిగారియొక్కయు కృషియు విజయవంతమైనది.

ఆప్పుడు అధికారము పొందిన ప్రభుత్వముల [illegible] బుగ్గకూర్చిన [illegible] దేశమును [illegible] విషయము నైతులో చిందుచున్నారు. అంతేగాక [illegible] పంచాయతులవిధానమును నేర్పించుటకు సౌకర్యము [illegible] పెట్టుటకై నిశ్చయించినారు.

పాటియాలా జైలులో సేవాసింగు బ్రతికియున్నాడా?

పాటియాలా జైలులో సేవాసింగుఅనువారు బ్రతికియున్నాడా లేదాఅని అందోళన జరుగుచున్నది. జైలుశాఖామంత్రి సేవాసింగు బ్రతికియే యున్నారని ప్రకటించెను. కాని బ్రతికియున్నచో ఆయనను చూచు ఏర్పాటు అవకాశము నివ్వవలయునని కోరుచు వజీరుసింగుగారును శిరోమణి గురుద్వార ప్రబంధక కమిటీవారును శిరోమణి అకాలిదళమువారును పాటియాలా మహారాజాగారికిని ఎన్నిటెలిగ్రాం సందేశములను పంపినను యింతవరకు గాటిజవాబు రానందున వారందరు హృదయములు ఆందోళితములై యున్నవి.

బరోడావిశేషములు

బరోడా ప్రభుత్వమువారు కొజాజా మసీదుయొక్క [illegible] స్థలమునుండి తీసివేయ నిశ్చయించుటచే బరోడా ముసల్మానులలో ఆందోళన జనించెను. ఈసందర్భమున ముసల్మానులకు సలహానిచ్చుటకై మౌలానా షౌకతలీగారు బరోడా వచ్చిరని బరోడాలో నవగుజరాతీ అనుపత్రిక ప్రచురించెను. అయితే స్థానిక ముసల్మానులు మౌలానాగారికి మీరు రావలసిన అవసరము లేదు అని తెల్పిరట. వేసుకొనిప్రోగ్రాము మార్చుకొనిరట.

వివిధవార్తా పత్రికలనుండి అవసరములగు భాగములను కత్తిరించి బరోడా మహారాజాగారికి యిచ్చుచుండుటకై రెండేండ్లకాలము పనిచేయుటకుగాను త్రైరేయను గ్రంథాలయాధికారి, ఒకరిని ఏర్పరచుటకు ప్రభుత్వమువారు అనుమతించినారు.

,బరోడా సిటీమునిసిపాలిటీ, మీద నిగరట్టుకు తగినయుండు పొగాకును పండించుటపయినై పరిశోధనలు చేయబడుచున్నవి.

అయిదారు రోజులక్రిందట రాణిపరాజ్ కులస్థులకు సంబంధించిన రాయబారులు భూమ్యాదాయ శాఖయొక్క కమీషనరువద్దకుపోయి అకులుష్టులకు ,భూమిబాదుగ నిబంధన చట్టము, (కెంట్ రిగుల్లేషన్ ఆక్టు) వలన కలుగుచున్న కష్టములనుగూర్చి మొఱ పెట్టుకొనిరి. కమీషనరువారు చెప్పినదానినంతయు వ్రాతపూర్వకముగా దాఖలుచేయ వలసినదనియు, దానిపై న్యాయము విచారించ గలవనియుచెప్పి సంతృప్తిపరచెను.

బరోడా సంస్థానములో నిమితాలూకాలో ఒకగ్రామమునకు చెందిన ఒకస్త్రీ సామ్మిడిపోవుబండి తిప్పునొప్పుటచే బరోడా స్టేషనునుండి నగరములోనికి పోవుచుండెను. త్రోవ లోపల టాంగావాలా ఆమెనెక్కించుకొని ఆమెనుదీసికొనిపోవలసినచోటికిగాక మరొక్కడికో ,సందడిచప్పుడు, లేని ప్రదేశమునకు తీసికొని పోవుచుండెను. దీనిని పోలీసులుకొందరు త్రోవలోవచ్చుచుండి హఠాత్తుగాచూచి అనుమానించి టాంగావాలాను అడుగుమని హెచ్చరించిరి. టాంగావాలా యొబండిలోనుండిన మరియొక్కడును బాడిపోకి పారిపోగా పోలీసువారు ఆ స్త్రీని పోలీసుఠాణాకు ,తోలుకొని పోయి ఆమె వాఙ్మూలమును గైకొనిరి. తర్వాత టాంగావాలాయొక్క అరెస్టుకూడ చేయబడెను.

"పెంచినవానిచేతినికఱచినకుక్క"

ఇందూరు సంస్థానపు ప్రాతకథ

ఇందూరు సంస్థానప్రభువు బాలుడగుటచే వారిపక్షమున కొందరుమంత్రులు ఒక వర్గముగాచేరి రాజ్యపాలనమును నిర్వహించుచుండిన రోజులలో దివానుఅయిన రాయ్‌బహదూర్ నానక్‌చంద్ గారికి ఒక తెలివిగల పేష్కారు, లేక పేష్కి గుమాస్తా నుండెను. ఈ ఉద్యోగియొక్క పని ఏమనిగా బరోడాసంస్థానములోని మాతృభాషలలో వ్రాయబడిన సందేశములను, దరఖాస్తులను దివానుగారికి చదివివినిపించి సారిజ్లను గుర్తుపెట్టుకొని తర్వాత పూర్తిగా ఆజ్ఞలకు ప్రతులను సిద్ధముచేసి వాటిపై దివానుగారి సంతకమును పెట్టించుకొని ఎక్కడికి పావలసినవాటిని అక్కడికిపంపించుట ఆకాలములో ఇందూరుసంస్థానములో మూడు లేక నాలుగు పార్టీలుండెను. ఆపేష్కి గుమాస్తాయును ఈమూడునాల్గుపక్షములలో దేనిలో ఒకదానికి సంబంధించినవాడై తమతమ పార్టీలయొక్క అభిప్రాయముల ప్రకారము చేయుచుండిరి. ఇట్లుండగా ఒకసారి ప్రభుత్వములో ఒకశాఖయొక్క పైయధికారి దివానుగారిని ఏదోఅడిగిరి దానికి జవాబును నిజముగా దివానుగారే పంపినదిఅని అనుమానము కలుగగా ఆ అధికారి దివానుగారివద్దకు స్వయముగాపోయి విచారించెను దివానుగారు నేనిటువంటిజవాబును పంపలేదేయని ఆశ్చర్యమును తెల్పిరి. దీనికు ఫలితముగా ఆపేష్కి ఉద్యోగమునుండి తొలగింపబడెను. ఇట్లు తొలగింపబడినవానిని తిరిగి నౌకరీలోచేర్చుకొనరాదని సంస్థానములో నొక నిబంధనగలదు. అయినను ఈ తొలగింపబడినవాడు అధికారములోనున్న నొక పక్షమునకు చెందినవాడగుటచే మరల మంచి ఉద్యోగములో చేర్చుకొనబడెను. ఇది ౧౯౦౭ లోనో లేక ౧౯౦౮ లోనో జరిగెను. ఆ దేవిధముగ ౧౯౨౬ లో జరిగినది. మహారాజాగారి అజ్ఞప్తిలేకముగా ఒకపేష్కి గుమాస్తా తనకు తనపార్టీవారికి అనుకూలమైన అజ్ఞను జారీచేసెను ఈఅజ్ఞ ఎవరివిషయమున జారీచేయబడెనో అతడు ఎదుటిపక్షమునకు చెందినవాడు. అతడు అప్పుడు డిప్యూటీ ప్రధాన మంత్రిగానుండిన బాపన్నగారివద్ద మొఱపెట్టుకొనెను

బాపన్నగారు డిప్యూటీ ప్రధానమంత్రిగా నున్నరోజులలో వారిదగ్గఱకు ఎవరుపోయినను వారు ఆదరముతో చూచెదము, మరికొంతకాలమైనను మంచిబంధువు లేరురా" అని అభి[illegible] కలుగజేయుచుండెడివారు.

[illegible] చిన్న దేశములు [illegible]ప్పుడు తెప్పక నను మంచిసహాయము [illegible] చెప్పి తృప్తిగల్గించి రహస్య కన్యానిజము అను [illegible] లో బాపన్న ప్రధాన మంత్రి అని చిరకాలమునుండి అది అన్ని [illegible] వచ్చినప్పుడు మరల అదరఖాచే వెలివేయబడియుండెను అట్టి [illegible] వాఙ్మానమును జ్ఞప్తికిదెచ్చెను.

తుదకు బాపన్నగారు ,,విచారించగా నీవిషయమునేచేయుడిన అజ్ఞను నేనేయిచ్చినట్లు తెలిసినది. కాబట్టి నేనేమియు చేయజాలను. మహారాజాగారిని దర్శించుకొలసినది.'' అని చెప్పిరట.

దరఖాస్తుదారుడు మహారాజాగారు మహారనుండి వచ్చువరకు వేచియుండిపి' వారి వచ్చినతర్వాత నగరమునకు వెళ్లి సమస్తముకోనుండు వారిభవనమువద్దకు పోయి తనపేరు చీటీ సెక్రెటరీ లోపలికిపంపగా ఒక అధికారివచ్చి ,,మహారాజాగారికి జబ్బుగానున్నది గావున వారెవరిని చూడజాలరు,, అని తెలియజేసిరట.

దరఖాస్తుదారుడే ౧౯౨౭ మార్చిలోనో లేక ఎప్రిలులోనో తిరిగి బాపన్నగారిపోలీసు అధికారియగు మెయిలరు దొరగారిని చూడవలసినది' అనిరట, దరఖాస్తుదారుడు ఆదేశప్రకారము ఆ పోలీసు యిన్స్పెక్టరు జనరలుగారింటికిపోయెను. మెయిలరుగారు అతనిని కూర్చుండజేసిరి. అంతట దరఖాస్తుదారుడు తనకథను చెప్పుటకు ప్రారంభించి సగము ముగించెనో లేదో అంతలోనే మెయిలరు అడ్డమువచ్చి ,నీవ్వు తిఎవరు, అని ప్రశ్నించెనట. దరఖాస్తుదారుడు తానుపత్రికా విలేఖరినని చెప్పగా అదివరకే మెయిలరుగారిలో నున్న దుహాకిమంచుకు నిప్పంటించినట్లయ్యెను. మెయిలరు పట్టరాని కోపముతో ,,నిన్ను చూడగా పెంచిన యజమానిచేతినే కఱచిన కుక్కలాగున్నావు.'' అనెను. దరఖాస్తుదారు నిత్తరపోయెను. తాను మెయిలరుచేతికిచ్చిన పత్రములను తిరిగి పుచ్చుకొని మఱుమాటాడక వెళ్లిపోయెను.

ఈ దరఖాస్తుదారుడు [illegible] నిర్వహింపబడు [illegible] అతడు గవర్నరు జనరలు [స్ట్రిప్రాయి] గారి యుద్దకు ఏజంటుకడ్డ పనిచేసియుండెను. బరోడా మహాసంస్థానముయొక్క పేజర్లయొక్కయు, బ్రిగేడియర్ జనరల్ యొక్కయు అను సెరవేర్చుకూడ యుండెను. ఎప్పుడునుగాని మెయిలరు అన్నంతమాటను అనిపించికొనియుండలేదు. అందువల్ల అదరఖాస్తుదారుడు తనమొఱ తిరిగి మెయిలరుముఖముగాని బాపన్నయొక్క ముఖముగాని చూడగూడదని నిర్ధారణ చేసెను.

ఇది జరిగిన కొన్నిరోజులతరువాత ప్రధాన మంత్రిక భవనములో ఏదోవిందు జరుగగా ఆమంత్రి కార్యదర్శి ఈదరఖాస్తుదారునికి ఆహ్వానమునంపెను. అట్లే అతడుపోయి ఫలానారోజు దివానుగారిని దర్శించవలసినదని చెప్పిరట. అతడును అట్లే అనాడుపోగా దివానుగారు ,మెయిలరును చూచితివా, అని అడిగిరట. అతడు ,చూచితిని,అని చెప్పి మెయిలరు ఏవిధముగా తన ,ఉగ్రమును, కలిగించెనో అభినయించి చెప్పెను. మెయిలరుచెప్పిన మాటలనువిని దివానుగారియొక్క ముఖమును చూచుచుండెను. దివానుగారేమియు చూపించకూడదనుకొనెను కాని అది సాధ్యమగునా? క్రమక్రమముగా దివానుముఖముపై చింతను సూచించు చిహ్నములు ప్రవేశించ ఆదివాను ,వినపడి వినపడనట్లు, ,సరే, నేను యిన్స్పెక్టరు జనరలుతో మాట్లాడెదను, అని చెప్పిపంపెనట.

REG. No N. 45

Reg. No. M. 218

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy